నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
రంగారెడ్డి
శనివారం | జనవరి 04 2025 | www.navatelangana.com

జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను కలిసిన తలారి మల్లేష్



నవతెలంగాణ-గండిపేట

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైన తలారి మల్లేష్, వైస్ చైర్మెన్ కే.శేఖర్‌లు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో నగరంలోనే ప్రతిష్టాత్మకమైన గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. గండిపేట మండలం నుంచి తలారి మల్లేష్ చైర్మెన్‌గా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-చందానగర్

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి రాష్ట్ర ఎంబీసీ చైర్మెన్ జరిపేటి జైపాల్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్య సుధాకర్, కృష్ణ, దాస్, సంతోష్, రాజు, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-శంషాబాద్

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి జయంతి వేడుకలు శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, సీపీఐ(ఎం) మండల కన్వీనర్ కవై ప్రణయ్, మాజీ కార్యదర్శి నీరటి మల్లేష్‌లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నిమ్న వర్గాల మహిళలకు చదువులు చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. చదువుల తల్లి సావిత్రిబాయికి తగిన గుర్తింపు కోసం ఉపాధ్యాయులు వివిధ ప్రజాసంఘాల నాయకులు అనేక రకాల పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.విక్రమ్‌కుమార్, ఎర్ర వెంకటేష్, డి.నాగేష్, ఏపూరి పవన్‌కుమార్, జయేందర్, కటికల భాను, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేని ఆశయాల సాధిస్తాం



- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని సురభి కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ చైర్మెన్ బద్దం కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. సావిత్రిబాయి పూలెను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం పాండురంగారెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, ఎస్ఎంసీ మాజీ ఛైర్మెన్ బస్వరాజ్, దేవదాస్, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది అశ్రఫ్, మౌనిక, వనిత, మాధవి, విజయ, మహేశ్వరి, మల్లికాంబ, పూజిత, వేణు, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, షఫీ, ఎం.కొండల్‌రెడ్డి, కుమార్, ప్రవీణ్, రమణరెడ్డి, నరసింహ, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు





నవతెలంగాణ-శంషాబాద్

సీఎం ఏ.రేవంత్‌రెడ్డిని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయమని అన్నారు.

రాజేంద్రనగర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శంగా నిలిచిందని వారు అన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ రాజుకుమార్, పంబాల రాజు, సలహాదారు డా.శ్రీరాములు, బీసీ నాయకులు కోలమీది యాదయ్య, నయీమ్, భిక్షపతి, మల్లికార్జున్, శ్రీనివాస్ యాదవ్, రాధాకృష్ణ, దళిత నాయకులు వీర్లపల్లి నవీన్, క్రాంతికుమార్, మల్లేష్, బర్ల సుమన్, కె.గౌతమ్, నర్సింహా, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

యాచారం ఫార్మా రైతులపై నిఘా



రైతుల కదలికలపై ప్రత్యేక ఇంటలిజెన్స్

- నిరసన తెలిపితే అరెస్టులు తప్పవంటూ హెచ్చరికలు
- లగచర్ల ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు
- రైతులకు భూములు తిరిగి ఇచ్చేది లేదంటూ సంకేతాలు
- రైతుల పోరాటాల అణచివేతకు పోలీసుల పకడ్బందీ ఏర్పాట్లు
- ఆందోళనలో ఫార్మా రైతులు

ఫార్మా రైతుల ఆందోళనలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. రైతులు ఎలాంటి నిరసనా కార్యక్రమం తలపెట్టిన అడ్డుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. రైతుల కదలికలను పసి గట్టేందుకు ప్రత్యేకంగా ఇంటలిజెన్స్ వర్గం పనిచేస్తోంది. యాచారం ఫార్మా రైతులు ఎలాంటి పోస్టర్, కరపత్రం తీయాలన్న పోలీసుల పర్మిషన్ ఉండాల్సిందేనని హుకుం జారీ చేయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎలాంటి కంచెలు వేసినా.. ప్రాణాలను పణంగా పెట్టి తమ భూములను దక్కించుకుంటామని రైతులు ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

నవతెలంగాణ-
రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలోని యాచారం, కందుకూరు మండలాల ప్రాంతాల్లో గ్రీన్ ఫార్మా పేరుతో గత ప్రభుత్వం సుమారు 19,333 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకు రైతులకు నోటీసులు జారీ చేసింది. సుమారు 13,500 ఎకరాల వరకు భూ సేకరణ చేపట్టింది. ఇందులో కొంత అసైన్డ్, సీలింగ్, పట్టా భూములు ఉన్నాయి. మరో 5 వేల ఎకరాలు భూమి సేకరించాల్సి ఉంది. ఇందులో సుమారు 2,200 ఎకరాల సంబంధించిన రైతులు ఈ భూములు ఫార్మాకు ఇవ్వబోమని కోర్టుకు వెళ్లారు. అయితే ఈ ఫార్మా భూములకు సంబంధించి పతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఫార్మా రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చింది. గత ప్రభుత్వంలో రైతులు ఈ భూములను ప్రభుత్వానికి ఇవ్వమని ఆందోళన చేపడితే.. కాంగ్రెస్ రైతులకు మద్దతు ఆందోళన కార్యాక్రమంలో పాల్గొన్నది. ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఫార్మా రద్దు చేస్తాం.. రైతులకు భూములు తిరిగి ఇస్తామని బహిరంగంగా ప్రకటన కూడా చేశారు. అయితే 'ఓడ మీద ఉన్నప్పుడు ఓడ మల్లన్న... ఒడ్డున చేరిన తరువాత బోడ మల్లన్న' అన్న చందంగా యాచారం ఫార్మా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

రైతుల పోరాటాలను అణచివేసేందుకు ప్రభుత్వం కుట్రలు

ఇటీవల యాచారం మండల పరిధిలోని నాలుగు గ్రామాలు కుర్మిద్ద, నానక్‌నగర్, తాడిపర్తి, మేడిపల్లి రైతులు నానక్‌నగర్‌లో ఫార్మాపై అవగాహనా సదస్సు పెట్టుకునేందుకు ఏర్పాట్లు చేస్తుండగా.. ప్రభుత్వం పోలీసు అధికారుల నుంచి నోటీసులు జారీ చేయించింది. ఆ నోటీసులు తమ కార్యక్రమాన్ని ఎందుకు రద్దు చేసుకోవాలి.. ఏ రూల్స్ ప్రకారం రద్దు చేసుకోవాలో.. పోలీసు అధికారులు తమకు చెప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేవలం తమ నిరసన కార్యక్రమాలను అడ్డుకోవడానికి మాత్రం నోటీసులు ఇవ్వడం.. పర్మిషన్లు అవసరం లేని కార్యక్రమాలకు సైతం ఖచ్చితంగా పర్మిషన్లు తీసుకోవాలని ఆంక్షలు పెడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతుల కదలికలపై ప్రత్యేక ఇంటలిజెన్స్

లగచర్ల ఘటన పునరావృతం కావొద్దని.. యాచారం ఫార్మా రైతుల కదికలపై ప్రభుత్వం కన్నేసింది. రైతులు ఎలాంటి ఉద్యమాలకు పూనుకుంటున్నారు. ఎలాంటి నిరసన కార్యక్రమలకు సిద్ధమవుతున్నారు అనే దానిపై ప్రత్యేక ఇంటలిజెన్స్‌తో నిఘా పెట్టినట్టు సమాచారం. దీనిపై రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. రైతులకు న్యాయం చేయాల్సింది పోయి ఈ విధంగా వ్యవహరించడం సరైనది కాదని రైతు సంఘాలు అభిప్రాయపడు తున్నారు.

ఈదులకుంటలో హైడ్రా సర్వే

- గతంలో రెండు సార్లు పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- సర్వేపై హర్షం వ్యక్తం చేసిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-మియాపూర్

ఈదులకుంటలో రెవెన్యూ అధికారులు శుక్రవారం సర్వే చేపట్టారు. శేరిలింగంపల్లి, బాలానగర్ మండల సరిహద్దు ప్రాంతంలో గల ఈదుల కుంట గతంలో ఆక్రమణకు గురైందని పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ రెండుసార్లు ఈదులకుంట చెరువును పరిశీలించారు. గతంలో పర్యటన సందర్భంగా రెండు రెవెన్యూ మండలాలకు సంబంధించిన అధికారులతో సర్వే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు శుక్రవారం శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులతో సమగ్రంగా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు శోభన్ మాట్లాడుతూ తమ పోరాటం ద్వారా ఈ ఈదులకుంట చెరువును కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషిని తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని తెలిపారు. హైడ్రా అధికారులు సర్వే ఆఫ్ ఇండియా వారి సహకారంతో ఈ సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. చెరువు పరిరక్షణ కోసం ప్రజలందరూ కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సామాజిక సంస్కర్త, భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి శుక్రవారం నిర్వహించారు. నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్, లోకేష్, భుజంగం, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివానంద్ రెడ్డి పాల్గొన్నారు.

పనిలో నిబద్ధత ఉండాలి




- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల లోటు రావొద్దు
- జిల్లా అధికారులకు, ఎంపీడీవోలకు కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశాలు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పనిలో నిబద్ధత ఉండాలని, అనవసరంగా సెలవు పెట్టకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా అధికారులకు, ఎంపీడీవోలకు కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు నిత్యం గ్రామాల్లో ఉండేలా, ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణా అభివృద్ధి పీడీ శ్రీలతలతో కలిసి ఎంపీడీవో, ఏపీవోలతో గ్రామీణాపాలన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ఉద్యోగుల హాజరును ఎప్పటికప్పుడూ పరిశీలించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగుకుండా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎట్టి పరిస్థితిలోనూ పని దినాల్లో విధులకు గైర్హాజర్ కాకుండా ఉండాలన్నారు. ఏదైన అత్యవసర పరిస్థితుల రీత్యా విధులకు రాకపోతే ఎంపీడీవోలకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి రోజు వారిగా గ్రామాల్లో నిర్వహిస్తున్న సానిటేషన్‌పై రిజిస్టర్ మెయింటెన్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లోని తాగునీరు వ్యవస్థలో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా తాగునీటికి సంబంధించి వాటి వివరాలను కూడా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతీ శ్మశాన వాటికలకు చుట్టూ కంచెను ఏర్పాటు చేసి మొక్కలను నాటడం ప్రారంభించాలన్నారు. నర్సరీలను ప్రత్యేకంగా 10 నుంచి 12 ఫీట్ల మొక్కలు వచ్చే విధంగా వాటిని తయారు చేసుకోవాలని, పెరిగిన మొక్కలు నాటడం వల్ల మరో 3 ఏండ్ల వరకు కావాల్సిన మొక్కలను ముందుగానే తయారు చేసుకోవడానికి ఇప్పటి నుంచే కార్యచరణ చేపట్టాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిపై సమీక్షిస్తూ.. జిల్లాలోని ప్రతి హబిటేషన్ పరిశీలించి, రాబోయే సంక్రాంతి తరువాత ప్రతీ మండలంలో వీటిపై అధికారులు రివ్యూ చేయాలన్నారు. ప్రతీ హబిటేషన్‌లో ఉపాధి హామీ కూలీలను పెంచుకునే దిశగా 18 ఏండ్లపై బడిన వారికి ఉపాధి జాబ్ కార్డు అందించాలన్నారు. కొత్త వారికి ఉపాధి జాబ్ కార్డులు అందించాలన్నారు. ఉపాధి జాబ్ కార్డులో ఉన్న పనులకు సంబంధించి షెడ్యూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఫిబ్రవరి 1వ లోపు ఉపాధి కూలీలను మోబలైజ్ చేసుకోని అందులోని ఉత్సాహవంతులైన కూలీలను 40 శాతం గుర్తించాలన్నారు. ఆ తరువాత ఏప్రిల్ 1 నుంచి 31 మే వరకు 70 శాతం కూలీలను మోబలైజ్ చేసుకోని ప్రతీ పనిని క్వాలీటీ రూపంలో 100 శాతం ఇవ్వడానికి కృషి చేయాలన్నారు. మొక్కల పెంపకం విషయంలో ప్రస్తుతం ఉన్న వాటిని 100 శాతం కాపాడుకోవాలన్నారు. వచ్చే వేసవిలో వీటిపై మరింత శ్రద్ధవహించి ప్రతి మొక్కనూ కాపాడే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-శంషాబాద్


పిల్లోనిగూడ ప్రైమరీ స్కూల్‌లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కిషోర్, ఉపాధ్యాయులు సరిత, రమేష్, నాయకులు నర్సింహ జుర్కి రమేష్ పటేల్, మహేష్, బాలు, రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్ద షాపూర్ ప్రైమరీ స్కూల్లో..

సావిత్రి బాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాలరాజ్, ఉపాధ్యాయులు వందన, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.



పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు గణేష్‌ముదిరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాటాడుతూ కొత్త సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి


- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు
- శంషాబాద్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-శంషాబాద్

దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని ఆ పార్టీ మండల నూతన అధ్యక్షులు మంచర్ల మోహన్‌రావు అన్నారు. ఆమె జయంతిని జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకటించాలని కోరారు. శుక్రవారం శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు చదువు లేని కఠిన పరిస్థితుల్లో విద్య కోసం ఆమె ఎన్నో త్యాగాలకు చేశారని తెలిపారు. పాఠశాలలు స్థాపించి అత్యంత వెనుకబడిన నిమ్న కులాల మహిళలకు విద్య బోధించడం సాధారణ విషయం కాదన్నారు. మహిళలందరూ ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్, గూడెపు అశోక్, రమేష్, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షులుగా మంచెర్ల మోహన్ రావు



బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు పార్టీ మండల నూతన అధ్యక్షులుగా నియమితులయ్యారు. అయనను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన మోహన్ రావు సుదీర్ఘకాలం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కే.చంద్రారెడ్డి.. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ అధ్యక్ష పదవి ఖాళీ అయింది. అన్ని విషయాలు పరిగణలోకి తీసుకున్న పార్టీ అధిష్టానం మోహన్‌రావును అధ్యక్షుడిగా నియమించింది. చిన్న గోల్కొండ పీఏసీఎస్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఇటీవల డీసీసీబీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో శంషాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగించిన సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు పి.కార్తీక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, మల్కారం సొసైటీ చైర్మెన్ బూర్కుంట సతీష్, తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న పార్టీ పాత కమిటీలు రద్దు అయినట్టు ప్రకటించారు. సంక్రాంతి పండుగ తర్వాత శంషాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో భారీ బహిరంగ సభ నిర్వహించి, పార్టీలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే



- గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లైబ్రరీ ఇన్‌చార్జి అనిల్
- సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-మియాపూర్

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లైబ్రరీ ఇన్‌చార్జి అనిల్ అన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆడపిల్లలను చదువనివ్వకుండా చదువులకు దూరం చేస్తున్న సమయంలో దేశంలోని మనువాదులకు వ్యతిరేకంగా ఆడపిల్లలకు చదువుకోవాలని పోరాడిన ధీరశాలి అని ఆయన గుర్తు చేశారు. భారతదేశం మొదటి మహిళా టీచర్‌గా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. నేటి పాలకులు మళ్లీ పేద, మధ్య తరగతి కుటుంబాలకు విద్యను అందకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో మహిళలు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
శనివారం | జనవరి 04 2025 | www.navatelangana.com



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి చైర్మెన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ వేముల కిరణ్ కుమార్, ఎదిరే కృష్ణ, పురపాలక అధికారులు, మేనేజర్ నరేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-పరిగి

రూ.340 కోట్లతో రోడ్లు మంజూరు

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి

రూ.340 కోట్లతో రోడ్లు మంజూరు అయ్యాయని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ నుండి పరిగి, పరిగి నుండి వికారాబాద్ వరకు4 లైన్ల రహదారి, గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్లకు టెండర్ ప్రాసెస్ పిలిచారని తెలిపారు. రూ.120 కోట్లుతో షాద్ నగర్ నుండి పరిగి ,120 కోట్లుతో పరిగి నుండి వికారాబాద్ వరకు 4 లైన్ల రహదారి, రూ.100 కోట్లులతో గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం జరగబోతుందన్నారు. టెండర్ ప్రాసెస్ పూర్తి కాగానే రోడ్డు విస్తార పనులు కొనసాగుతాయన్నారు.

'విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే'



నవతెలంగాణ-దోమ

తరతరాలకు తరగని విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే అని హెచ్ఎం కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని క్రాంతి విద్యాలయం పాఠశాలలో సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమాజంలో సమానత్వం, విద్య, మహిళా హక్కుల కోసం నిలిచిన మైలురాయిగా నిలిచాయని హెచ్ఎం కుమార్ అన్నారు. నేటి యువత సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో పీఈటి రాములు, అధ్యాపకుల బృందం తదితరులున్నారు.

'సావిత్రి బాయి పూలే ఆశయాలే ఆదర్శం'



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

సావిత్రి బాయి పూలే ఆశయ స్ఫూర్తిని కొనసాగిస్తామని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సావిత్రి భాయి పూలే ఆశయ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవంగా జరపడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. మహిపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ప్రధాన కార్యదర్శి సతీష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్, కేవీపీఎస్ జిల్లా నాయకులు జోగు లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు





నవతెలంగాణ-ఆదిబట్ల

ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని స్థానిక పటేల్ గూడ గ్రామం సమీపంలోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే అన్నారు. 25 స్కూళ్ళను స్థాపించి మహిళలు ముందుకు తీసుకెళ్లిన ఘనత సావిత్రిబాయి పూలేకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడీలు ప్రొఫెసర్లు, కళాశాల సిబ్బంది విద్యార్థులను పాల్గొన్నారు.

'సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా ప్రకటించడం హర్షదాయకం'



నవతెలంగాణ-శంకర్‌పల్లి

సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాలా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మోకిల గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌండ్ర సత్యం అన్నారు. శుక్రవారం శంకర్ పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పూలే సావిత్రిబాయి జన్మది నాన్ని అధికారికంగా గుర్తించడం అభినందనీయ మన్నారు. ఆమె చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. చదువు ద్వారానే సమాజంలో సమూల మైనటువంటి మార్పువస్తుందని గుర్తించిన మహెూన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. స్త్రీల విద్య కై అహర్నిశలు శ్రమించిన మీ స్ఫూర్తి, ఖ్యాతి, బావి తరాలకు ఆదర్శవంతంగా ఉంటుందని విద్యనందించిన మహెూన్నత మైన వ్యక్తి అని కొనియాడారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-పరిగి

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సురేందర్, మండల అధ్యక్షులు ఆర్ అంజనేయులు, సీనియర్ నాయకులు సయ్యద్పల్లి వెంకటయ్య, మీది గడ్డ శ్రీనివాస్, కౌన్సిలర్ మునీర్, నాగేశ్వర్, కృష్ణ, రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం ప్రజాభవన్‌లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డికి, ప్రజా భవన్‌లో నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్‌లను వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరి రాములు ఆధ్వర్యంలో కలిసి జీవో 81 ప్రకారంగా మిగిలిన 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు త్వరతగతిన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కేబినెట్ సమావేశంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిగా వీఎల్‌వో నియామకాలలో 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏ వారసులను జీవో 81, 85 ప్రకారం ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు. నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికీ ఆదర్శమని మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. కలెక్టరేట్‌లో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డీఈఓ రేణుకాదేవి, జిల్లా అధికారులు, విద్యార్థినులతో కలిసి కలెక్టర్, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే.. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని కలెక్టర్ కొనియాడారు. మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో డీపీఓ జయసుధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, డీపీఆర్ఓ చెన్నమ్మ, వ్యవసాయశాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవనశాఖ జిల్లా అధికారి సత్తార్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



- సీసీరోడ్ల పురోగతిపై ఏఈ పర్యవేక్షణ కరువు
- అదనపు కలెక్టర్ సుధీర్‌కు ఫిర్యాదు
- కేవీపీఎస్, సీపీఐ(ఎం) నాయకులు జోగులాలయ్య ఎం. సుదర్శన్

నవతెలంగాణ-ధారూర్

మండలం కొండాపూర్ కలాన్‌లో ఎంపీ నిధులతో దళిత వాడలో నాసిరకం సీసీరోడ్డు వేసిన కాంట్రాక్టర్ సుదర్శన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సుదర్శన్, నాయకులు జోగు లాలయ్య మాట్లాడుతూ..'మండలం కొండాపూర్ కలాన్‌లో ఎంపీ నిధులతో దళితవాడలో నాసిరకంగా సీసీరోడ్లు ఎందుకు వేస్తున్నారని అడిగితే గ్రామస్తులులని, నన్ను బెదిరిస్తున్నాడు' అని అన్నారు. రాజకీయ అండదండలు చూసుకొని 'నీకు దమ్ము దర్యం ఉంటే నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకో' అని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. తక్షణమే కాంట్రాక్టర్ సుదర్శన్ రెడ్డిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు ఏఈ పర్యవేక్షణ లేకుండా నాసిరకం సీసీరోడ్లు వేస్తున్నా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని వెంటనే ఆ రోడ్డు బిల్లును ఆపాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పర్యవేక్షించాలని కోరారు.

ప్రతి మహిళకూ సావిత్రిబాయి పూలేను ఆదర్శం

- మండల విద్యాధికారి అంజిలయ్య



నవతెలంగాణ-మర్పల్లి

ప్రతి మహిళకూ సావిత్రిబాయి పూలేను ఆదర్శమని మండల విద్యాధికారి అంజిలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్త్రీకి విద్య నిషేధించిన సమయంలో సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను బోధించి మహిళ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలకు విద్యను అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తూ సమాజంలో స్త్రీకి కూడా చదువుకునే హక్కు ఉందని పాఠశాలలు నెలకొల్పి నాటి సమాజానికి గుర్తుచేసిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే అన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

దేశం గర్వపడేలా మహిళలు చదువులో రాణించాలి





- ప్రధానోపాధ్యాయులు అశోక్

నవతెలంగాణ-మోమిన్‌పేట్

చదువుల ప్రదాత సావిత్రిబాయి పూలే అని దేశం గర్వింపబడేలా మహిళలందరూ చదువులో రాణించాలని ప్రధానోపాధ్యాయులు అశోక్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా మండలంలోని కొత్త కోలుకుండే జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మహిళ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్నారులు సావిత్రిబాయి పూలే ఉపన్యాసాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి సేవలను ఆమె జీవిత గాధను సమాజం కోసం మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి పాటుపడ్డారని తెలిపారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను నిర్మించాలనీ పోరాడిన మహిళ సావిత్రిబాయి పూలే అని ఆమె గుర్తు చేశారు. విద్యార్థులంతా ఆమె బాటలోనే నడవాలని సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వంచాలి

- ఎంపీడీవో విజయలక్ష్మి





నవతెలంగాణ-మోమిన్‌పేట

అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మొరంగపల్లి వేల్చాల్ గ్రామాల్లో ఎంపీడీవో వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామాల్లో అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో వచ్చే విధంగా చూస్తామన్నారు. అధికారులు సర్వేలో అడిగిన వివరాలను తెలపాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ-నవాబ్ పేట్

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలో పరిధిలోని నరేగూడ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ..కుల వివక్షకు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉపాధ్యాయు రాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఎమ్మార్పీఎస్ వికారా బాద్ జిల్లా సీనియర్ నాయకులు రవికుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి చిటిగిద్ద కిష్టయ్య, శివరాజ్‌లు మహిళా ఉపాధ్యాయులకు శాలువా వేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల .ప్రధానో పాధ్యాయులు మంజుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు టి. పవన్ కుమార్, విఠలయ్య, రవి, మహేష్ నాయక్, పుష్పలత, బంధ్య మ్మ, పద్మ, నాగరాణి. మండల సీనియర్ నాయకులు నర్సింలు మాదిగ, సుధాకర్ మాదిగ, మధు, తదితరులున్నారు.





ఇందిర మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్





నవతెలంగాణ-పరిగి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం సాయంత్రం మండల సముదాయ ఆవరణలో ఇందిర మహిళా శక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంటీన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం మిర్చి టిఫిన్ చేశారు. క్యాంటీన్ శుభ్రతను పాటించడం పట్ల క్యాంటీన్ యజమానులను ప్రశంసించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్ డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

'శంకర్‌పల్లిలో నేటి నుంచి 5వ తేదీ వరకూ ట్రాఫిక్ మళ్లింపు'



నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి పట్టణంలో ఇస్తేమా కార్యక్రమంలో భాగంగా ఈనెల 3 తేదీ నుండి 5వ తేదీ వరకు శంకర్‌పల్లి పట్టణం నుండి వెళ్లే హెవీలోడ్ వెహికల్స్ పట్టణంలోకి రాకుండా సూచించిన మార్గం ద్వారా వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు సూచిస్తున్నారు. డివిజన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేశారు. తాండూరు వికారాబాద్ నుండి సంగారెడ్డి పటాన్‌చెరువు వెళ్లే భారీ వాహనాలు మోమిన్‌పేట్, సదాశివపేట నుండి సంగారెడ్డి ద్వారా ప టాన్‌చెరువుకు వెళ్లాలని సూచించారు. రెండో మార్గమైన బీడీఎల్ పటాన్‌చెరువు సంగారెడ్డి నుండి వచ్చే భారీ వాహనాలను కందివద్ద సదాశివపేట్, మోమిన్‌పెట్ పెద్దేముల్ వికారాబాద్ తాండూర్ మీదుగా మళ్లించారని తెలిపారు. 3వ మరోమార్గమైన పరిగి షాద్‌నగర్ నుంచి సంగారెడ్డి ఆర్డిసి ఫ్యాక్టరీ ఎద్దు మైలారం పటాన్‌చెరువు వెళ్లే భారీ వాహనం శంషాబాద్ ఓఆర్ఆర్ నార్సింగ్ ఓఆర్ ఎగ్జిట్ టు త్రి మీదుగా ముత్తంగి టోల్‌గేట్ పటాన్‌చెరువు ముంబై హైవే వద్ద వెళ్లాలని సూచించారు. నాలుగో మరో మార్గ మైన సంగారెడ్డి పటాన్‌చెరువు బీడీఎల్ నుంచి షాద్‌నగర్ పరిగి వైపు వచ్చే భారీ వాహనాలు ఓ ఆర్ఆర్ ఎగ్జిట్ త్రీ మీదుగా ముత్తంగి టోల్‌గేట్ శంషాబాద్ ఎగ్జిట్ నెంబర్ 16 బెంగళూరు హైవే షాద్‌నగర్ మీదుగా వెళ్లాలి. ఐదో మార్గమైన నార్సింగ్ నుండి శంకర్‌పల్లి వచ్చు వచ్చే భారీ వాహనాలను పోలీస్ అకాడమీ నార్సింగ్ మొయినాబాద్ చేవెళ్ల వికారాబాద్ మీదుగా మళ్ళించారని తెలిపారు. వాహనాదారులు సహకరించాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం తెలిపారు.

పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తా





- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

'నాపై నమ్మకంతో పని చేయండి పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తాను' అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిం చిన మోత్కూర్ పీఏసీఎస్ చైర్మెన్ ఆగిరాల యాదవ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెన్నంటూ ఉంటూ రైతు సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 300 కోట్లు రుణమాఫీ అయిందన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు నీటిపారుదల శాఖమంత్రి, ఆర్థికశాఖ మంత్రితో చర్చించారని వారు సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ యాదవ రెడ్డి, పరిగి ఏఎంసీ చైర్మెన్ పరశురాం రెడ్డి, వైస్ చైర్మెన్ శేఖరయ్య గౌడ్, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, భాస్కర్, మల్లేష్, కిష్టమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ఐయూబ్, ఎయిమ్స్ డైరెక్టర్లు శాంత కుమార్, ప్రభాకర్ రెడ్డి, నర్సింలు, నార్మక్స్ డైరెక్టర్ నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, అంతిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, అనంతయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే

- ధర్మ సమా జ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్



నవతెలంగాణ-వికారాబాద్

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ అన్నారు. శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 194 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల విద్య కోసం, స్త్రీ అభ్యున్నతి కోసం మొదటి పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప వనిత సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్, వివిధ మండల నాయకులు వెంకటేష్, రాజు, నర్సింలు, శివ, అశోక్ మల్లేష్ తదితరులున్నారు.

'దేశప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే'





నవతెలంగాణ-మర్పల్లి

భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు కొత్లపురం ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుకుమార్, అంజయ్య తదితరులు మాట్లాడుతూ నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చాలని వారు కోరారు


'అభివృద్ధిలో ఆదిబట్ల మున్సిపాలిటీ ముందడుగు'



నవతెలంగాణ-ఆదిబట్ల

ఆదిబట్ల మున్సిపల్ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని మున్సిపల్ చైర్మెన్ నిరంజన్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో రూ.29 లక్షలతో సీసీరోడ్డు అండర్ డ్రయినేజీ పనులు 5వ వార్డు కొంగర కలాన్‌లో రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులను ము ఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు, ఆదిబట్ల మున్సిపల్ అభివృద్ధి తనశాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. కార్య క్రమంలో కో ఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, నల్లవోలు లావణ్య పాండు రంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, జమ్మ శ్రీశైలం, పల్లె శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళరాజు, నాయకులు అమరేందర్ గౌడ్, గజ్జల బాబు, నరసింహ, వెంకట య్య, అధికారులు ఏఈ శ్రావణ్ కుమార్, మేనేజర్ రమేష్, కాల నీవాసులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులున్నారు.

ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని గుండ్ల మర్పల్లి గ్రామంలో దేశ రైతులకు పీఎం కిసాన్ సమన్ నిధి రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచిన సందర్భంగా మండల బీజేపీ నాయకుడు జంగం జైపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులతో కలిసి ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ నాయకులు మలేష్, యాదవ్.రాజు, నరహరి, రైతులు లింగయ్య, బుచ్చయ్య, శివకుమార్, బిచప్ప, అంతయ్య, బాలయ్య, నాగప్ప, మల్లయ్య ఇమమోదిన్, బంధ్యయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

- మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష
- మరో ఇద్దరికి జరిమానా
- ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి వెల్లడి



నవతెలంగాణ-పెద్దేముల్

మద్యం తాగి వాహనాలు నడిపితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ. శ్రీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలు, జరిమానా విధిస్తూ జిల్లా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉమా హారతి తీర్పు ఇచ్చినట్టు తెలిపారు. ఇందులో ముగ్గురికి ఒక్కరోజు జైలు శిక్షతో పాటు రూ. వెయ్యిల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్టు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన, చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చిన సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప కాలనీలో ఉన్న నవోదయ వృద్ధాశ్రమానికి బజాజ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం నవోదయ వృద్ధాశ్రమ యాజమని రంగారెడ్డిని కలిసి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బజాజ్ ఫైనాన్స్ ఉద్యోగులు మాట్లాడుతూ అనాథ వృద్ధుల కోసం నిత్యవసర సరు కులు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సేవా దక్పథాన్ని అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్, నరేష్, కేశవులు, ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పక్కా భవనాలు లేని పంచాయతీ కార్యాలయాలు

- అద్దె భవనాల్లో కమ్యూనిటీ హాల్లో కొనసాగుతున్న వైనం..
- మండలంలో 47 గ్రామపంచాయతీల్లో 20 పంచాయతీలు అద్దె భవనాలల్లోనే..
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పర్యటనలో పక్కా భవనాల ప్రకటన వచ్చేనా?

నవతెలంగాణ-షాద్‌నగర్ రూరల్

గత పదేండ్లుగా పంచాయతీ భవనాలు లేక అద్దె భవనాల్లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురు కుటుం న్నారు. సమావేశాల నిర్వహనకు కార్యాలయంలో స్థలం సరిపోవడం లేదు. దీంతో సమా వేశాలను ఆరుబయటే నిర్వ హించుకోవాల్సి వస్తోంది. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా అద్దె భవనాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. గత ప్రభు త్వం హామీలిచ్చి, అమలు చేయడంలో విఫలమైంది. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలోనైనా పంచాయతీ భవ నాలు నిర్మిస్తుందని పాల కులు, నాయకులు ఎదురుచూస్తు న్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నా గ్రామ, మండల పరిపాలన భవనాల ఏర్పాటులో వెనకడుగు వేస్తున్నాయి. ఫరూఖ్‌నగర్ మండలంలో 47 గ్రామ పంచాయతీల గాను సగానికి పైగా గ్రామ పంచాయతీలలో పక్కా పరిపాలన భవనాలు లేక పాలకులు అవస్థలు పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 21 నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయగా నాలుగు గ్రామపంచాయతీలో మాత్రమే గ్రామ పరిపాలన భవనాలను నిర్మించింది. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలు కార్యాలయాల భవనాలను కమ్యూనిటీ హాల్లో, అద్దె భవనాల్లో ఏర్పాటు చేసి పాలన సాగించారు. పంచాయతీలు ఏర్పడి సుమారు ఆరేండ్లు గడుస్తున్నా

నూతన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు ఏర్పాటు చేయకపో వడం సమస్యగా మారింది. ప్రస్తుతం గ్రామాల్లోని రైతుసంఘం భవనాలు, కమ్యూనిటీ హాళ్ల, పాఠశాల గదులు, అద్దె ఇండ్లలో కార్యాలయాలు కొనసాగుతున్నాయి. అద్దె భవనాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమావేశాల నిర్వహణకు కార్యాలయంలో స్థలం సరిపోవడం లేదు. దీంతో సమావేశాలను ఆరుబయటే నిర్వహించుకోవాల్సి వస్తోంది. పక్కా భవనాలు లేని పంచాయతీలకు మూడు విడతల్లో నిధులు విడుదల చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. వెయ్యి లోపు జనాభా ఉన్న గ్రామపంచాయతీ లకు రూ.10 లక్షలు, రెండు వేల లోపు జనాభా ఉన్న వాటికి రూ.15 లక్షలు, అపై జనాభా కలిగిన పంచాయతీలకు రూ.20 లక్షలు కేటాయించనున్నట్టు తెలిపింది. కానీ ఆ నిర్ణయం ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా, గ్రామాల వైపు దృష్టి సారించడం లేదు. నిధుల కొరతతో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది.

> **పంచాయతీల్లో సొంత భవనాలు ఏర్పాటు చేయాలి**
>
> 
>
> గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలకు సొంత ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలి. సొంత భవనాలు లేక అద్దె భవ నాల్లో, కమ్యూనిటీ భవనాల్లో అరకొర వసతులతో సమస్యలు నెలకొన్నాయి. నూతనంగా ఏర్పాటైన గిరిజన తండాల పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలి. తండాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి, గిరిజన ప్రజల సంక్షేమానికి పాటుపడాలి.
>
> **ఈశ్వర్ నాయక్, గిరిజన నేత, దేవునిబండతండ, ఫరూక్ నగర్**

షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ అభివృద్ధి సంక్షేమం వైపు తనదైన శైలిలో వ్యవహరిస్తున్నారు. మరో నాలుగేండ్లలో గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల ఏర్పాటుపై నేతలు నమ్మకంతో ఉన్నారు.

అభివృద్ధి నిధులపై నేతల ఆశలు

షాద్‌నగర్ నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పర్యటన నేపథ్యంలో పక్కా భవనాల ఏర్పాటు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన వంటి అంశాల ప్రకటనలపై నేతల్లో సర్వత్ర ఆసక్తి నెలకొంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మొదటిసారి షాద్‌నగర్ నియోజకవర్గంలో పర్యటిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి నిధులపై నేతలు ఆశలు పెట్టుకున్నారు.

వసతి గృహాల్లో మరమ్మతు పనులు వేగవంతం చేయాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



నవతెలంగాణ-కొడంగల్

వసతి గృహాల్లో మరమ్మతు పనులు వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాలను, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రిని, బియ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధి కారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్‌టూఎస్ టెస్టు వైల్ ద్వారా పరీక్షించి తాగు నీరు ఇవ్వాలని సూచించారు. వసతి గృహాలకు కూడా హెచ్‌టుఎస్ టెస్ట్ వైల్స్ ను సరఫరా చేయాలని ఎంఈఓకు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలు మరమ్మతు పను లు చేయించేందుకు కావాల్సిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తే, నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. సాంఘిక సంక్షేమ సమీకృత బాలికల వసతిగృహం పరిసరాలలో నిలిచిపోయిన మురుగు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మున్సి పల్ కమిషనర్‌కు సూచించారు. అదేవిధంగా వసతి గృహాలకు నాణ్యమైన కలర్‌తో కూడిన పెయింటింగ్ వేయించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఏఇ రాకేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి భీమరాజ్, వసతి గృహాల సంక్షేమ అధికారులు హనుమంతురెడ్డి, వరలక్ష్మి, నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం నవతెలంగాణ

- పత్రికలు నిజాలను నిర్భయంగా రాయాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి
- నవతెలంగాణ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ







నవతెలంగాణ-తాండూరు

పత్రికలు నిజాలను నిర్భయంగా రాయాలని తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణ కేంద్రంలో నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పత్రికలు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలన్నారు. వాస్తవాలకు ప్రతిరూపంగా నవతెలంగాణ నిలుస్తుందని అభినందించారు. సమాజం మార్పు కోసం పత్రికలు ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి, నవ తెలంగాణ తాండూరు పీసీ ఇన్‌చార్జి బి.సంజీవ్, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది హబీబ్ హల్వి, మున్సిపల్ కౌన్సిలర్ ముక్తార్ అహ్మద్, సాజీద్, కాంగ్రెస్ నాయకులు బంటుమల్లప్ప, పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బొంరాస్‌పేట్

బొంరాస్‌పేట మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో శుక్రవారం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) క్యాలెండర్‌ను జిల్లా గ్రంథాలయ చైర్మెన్ శేరి రాజేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలు పాఠశాలల పరిస్థితుల గురించి గ్రంథా లయ చైర్మెన్‌కు మండల అధ్యక్ష, కార్యదర్శులు గౌరారం గోపాల్, ఎండీ. అలీ ముద్దీన్ కలిసి అన్ని సింగిల్ స్కూలు ఉన్న పాఠశాలలకు విద్యా వాలంటీర్‌ను నియమించి, విద్యా చైతన్యానికి తోడ్పాటు అందించాలని కమిటీ చైర్మెన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధిపతి ఎన్ హరిలాల్ , కాంగ్రెస్ మండల నాయకులు నర్సింలుగౌడ్, మాజీ సర్పంచ్ రాములు, యువ నాయకులు మల్లేష్, కాంగ్రెస్ పెద్దలు రామచంద్రరెడ్డి, వివిధ యూనియన్ల బాధ్యులు అనిల్ కుమార్, బాకారం చంద్రశేఖర్, ముదాయిపేట వెంకటేష్, జిల్లా కార్యదర్శి శివరాజ్, ప్రశాంత్, మహిళా నాయకురాలు లక్ష్మి, సీమ సల్మా ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



నవతెలంగాణ-యాలాల

అనారోగ్యానికి గురై హైదరాబాద్ దక్కన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యాలాల మండల పరిధిలోని అగ్గనూరు గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటయ్యను శుక్రవారం తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరాదీసి, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రతి కార్యకర్తనూ రాష్ట్ర ప్రభుత్వం కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుందన్నారు. ఎమ్మెల్యే వెంబడి తాండూర్ ఏఎంసీ వైస్ చైర్మెన్ మేడికొండ నర్సిరెడ్డి, వీరప్ప, శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొడంగల్

నిరుపేదలు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి అందజేశారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పేదలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ బోడి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్ రావు, వీరన్న, మాజీ ఎంపీటీసీ మంజుల దస్తప్ప, మాజీ ఉపసర్పంచ్ సరోజ కృష్ణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వల్లగిరి మహిపాల్ తదితరులున్నారు.



సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం

- బీఆర్ఎస్ షాద్‌నగర్ యువనాయకులు నందారం అశోక్ యాదవ్



నవతెలంగాణ-షాద్‌నగర్

ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని బీఆర్ఎస్ షాద్‌నగర్ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్ అన్నారు. మూడోవ వార్డులోని చటాన్‌పల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి జయంతి పురస్కరించుకొని ఇక ప్రతి ఏటా మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, మహేష్ మాల, పేపర్ శివ, ఉపాధ్యాయులు కళావతి, భాగ్యలక్ష్మి, స్వాతి, భవిత పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- ఎంఈవో విజయరామారావు



నవతెలంగాణ-కొడంగల్

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఎంఈఓ విజయ రామారావు అన్నారు. శుక్రవారం కొందర్గు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాలలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ప్లేగు వ్యాధికి తీవ్రతకు అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వారిని చేరదీసి, వైద్యం అందించిన గొప్ప సంఘకర్త అని కొనియాడారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు. అనంతరం పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయురాలు సాలిబాయి, మాధవిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కె. రవీందర్‌గౌడ్, మల్లప్ప, సుధాకర్ రావు, శ్రీనివాస్, ముకుంద రెడ్డి, రమేష్, వాహీద్, రాములు, రవినాయక్, కరుణాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి..

- కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా



నవతెలంగాణ-షాద్‌నగర్

మహిళలు చదువుకోవాలనే సంకల్పంతో సావిత్రిబాయి పూలే ఎన్నో పోరాటాలు చేసిందని పాఠశాల ప్రిన్సిపాల్ సుల్తానా అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో మహిళా ఉపాధ్యా యులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుల్తానా మాట్లాడుతూ మహిళలు చదువుకోవాలనే సంకల్పంతో సావిత్రిబాయి పూలే ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఆమె పోరాట ఫలితమే నేడు మహిళలు చదువుకుని స్వేచ్ఛగా జీవిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తరతరాలకు తరగని..విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పబ్బతి ఆంజనేయులు
- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే తరతరాలకు తరగని విద్యా ప్రదాత అని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పబ్బతి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆమనగల్ పట్టణంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పబ్బతి ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, కోశాధికారి బాలనాగయ్య, ఉపాధ్యాయులు మధుకర్, ఆరోగ్యమేరి, ప్రియాంక, కవిత, సంగీత, సుహాసిని, రాంజీ పాల్గొన్నారు.

బలహీన వర్గాల విద్యా జ్యోతి సావిత్రిబాయి పూలే

- టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు జంగయ్య
- కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆమనగల్

బడుగు,బలహీన వర్గాల విద్యా జ్యోతి సావిత్రిబాయి పూలే అని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు జంగయ్య అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్మాస్‌పల్లి చౌరస్తా సమీపంలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ మహిళా సాధికారత, వారి హక్కుల కోసం కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి నేటికీ సమాజంలో మైలురాయిగా నిలిచాయన్నారు. నేటి యువత సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు కౌసల్య, నాయకులు భీముడు, నరసింహ మూర్తి, భాగ్యలక్ష్మి, బుచ్చమ్మ, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ విజయ్‌కుమార్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే గొప్ప మహిళా సంఘ సంస్కర్త





- కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి, మండల విద్యాధికారి అంగూర్ నాయక్
- కొత్తూరులో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-కొత్తూరు

సావిత్రి బాయి పూలే గొప్ప మహిళా సంఘ సంస్కర్త అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి, మండల విద్యాధికారి అంగూర్ నాయక్ అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిద్దాపూర్ ప్రాథమిక పాఠశాల, పెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే జయంతి రోజున మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం పరిచారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, విద్య అందించేందుకు పూలే దంపతులు చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను అంగన్‌వాడీ టీచర్లను శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీఎంఓ కృష్ణయ్య, ఆదర్శ పాఠశాల చైర్మెన్ అమృత, సిద్దాపూర్ గ్రామ కార్యదర్శి గౌస్, బీఆర్ఎస్ యువనాయకులు నరేందర్‌రెడ్డి, దేశాల జైపాల్, దేశాల రమేష్, అఫ్రోజ్, అర్బాస్, టీచర్లు, గ్రామస్తులు, యువకులు ఉన్నారు.

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

- జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్



నవతెలంగాణ-తాండూరు

సామాజిక ఉద్యమకారిణి మహిళా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజకుమార్ కందుకూరి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మహిళల చదువు కోసం సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేయశారని కొనియాడారు. మహిళల చదువుతోనే మహిళా సాధికారిత సాధ్యమవుతుందనీ, తద్వారానే దేశ పురోగతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి, మహిళా సంఘం సభ్యులు జ్యోతి, అనిత, మంజుల, విజయలక్ష్మి, నర్సమ్మ, మండలాల అధ్యక్షులు లక్ష్మణ్ చారి, నరేందర్, శ్రవణ్ కుమార్, బసంత్, విద్యావంతులు పర్యాద రామకృష్ణ, గ్లోబల్ యువతరం ఫౌండేషన్ సభ్యులు అరుణ్‌రాజ్, యువజన సంఘం నాయకులు రాము ముదిరాజ్, బసవరాజ్, జుంటుపల్లి వెంకట్, శివ కుమార్, గిర్మాపూర్ రమేష్, బాబాగౌడ్, దుబాయ్ వెంకట్, దత్తాత్రేయ, మంతటి రాజు, హరిప్రసాద్, జగన్, ఇందుర్ వెంకట్, సయ్యద్ లాలా, కుల సంఘాల పెద్దలు విద్యావంతులు మేధావులు తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి బుర్రి వెంకటేష్

పార్టీలోకి ఆహ్వానించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

నవతెలంగాణ-మంచాల



మండల పరిధిలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన బుర్రి వెంకటేశ్ బీజేపీ పార్టీ నుంచి సీపీఐ(ఎం) పార్టీలో చేరినట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి రావుల జంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుర్రి వెంటేష్ గతంలో సీపీఐ(ఎం) పార్టీలో కీలక పాత్ర పోషించారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరారని, శుక్రవారం తిరిగి సీపీఐ(ఎం)లో చేరారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గోరింకల నర్సింహ, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య,కాళ్ళ జంగయ్య, ఆర్.స్వామి, తిప్పాయిగూడ పార్టీ శాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, ఒగ్గు ప్రభాకర్, గోరింకల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కిష్టపూర్‌లో ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి

నవతెలంగాణ-దోమ



మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయ్ పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాల్య నాయక్ మాట్లాడుతూ భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, కవి,మహారాష్ట్రలో జ్యోతిబా పూలేతో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, టీచర్, శ్రీలత టీచర్, అనితను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



'బీసీలు సంఘటితం కావాలి'

నవతెలంగాణ-షాబాద్

బీసీలు సంఘటితమై రాజకీయంగా ఎదగాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని నాగరకుంట గ్రామంలో శుక్రవారం బీసీసేన గ్రామకమిటీని వేశారు. గ్రామకమిటీ అధ్యక్షునిగా ఆనందం, ఉపాధ్యక్షులుగా రమేష్‌గౌడ్. అశోక్ యాదవ్, ప్రధానకార్యదర్శి రాకేష్, కార్యదర్శులు వెంకటేష్, కృష్ణ, మహేందర్, శ్రీశైలం, రవి, రమేష్ సభ్యులు రాజేందర్. పాండు, మల్లేష్, వెంకటేష్, యాదయ్య సతీష్ అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 23శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలన్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో అన్యాయం జరుగుతోందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని తీర్మాణం చేశారు. కార్యక్రమంలో బీసీసంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

నవతెలంగాణ-మొయినాబాద్



సావిత్రిబాయిపూలే 194వ జయంతిని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని వారు అన్నారు. ఆనాడు భారత దేశంలో స్త్రీలకు చదువు నిరాకరించబడినప్పుడు మహనీయులు జ్యోతిరావు పూలే మొట్టమొదట తన చదువు నేర్చుకుని తన భార్యకు చదువు నేర్పి సమాజంలో ఉన్న స్త్రీలందరికీ చదువు నేర్పడానికి ఆదర్శం అయ్యారు అలాంటి వారి జయంతిని జరుపుకోవడం అంటే అదృష్టంగా భావించాలని అన్నారు. నేటి నేడు సమ సమాజ స్థాపన కోసం నడుము బిగించి మహిళాలకు తెల్ల కోట్, నల్లకోట్, కాకి కోట్, మహిళలకు ఇచ్చినటువంటి ఉపాధ్యాయురాలు ఆర్టిస్టుగా తయారయ్యారు నేటి సమాజాన్ని యువతరానికి వాళ్లని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు పానగారి యాదగిరి, మాల సంఘం మొయినాబాద్ మండల కోశాధికారి మాల రాజు, సురంగల్ అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు రామగాళ్ల గిరి బాబు, సీపీఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కోడిజోటు శ్రీనివాస్, కాంగ్రెస్ యువకులు గుర్రాల భాస్కర్, చాకలి శ్రీనివాస్, నాయకులు కృష్ణ రావు,ఏర్పుల దయాకర్, యండి ఇనాయత్,కోడి జోట్టు నరేందర్ పాల్గొన్నారు



ఘనంగా కందవాడలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నవతెలంగాణ-చేవెళ్ల

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలో అయ్యప్పస్వామి సన్నిధానం ప్రాంగణంలో శుక్రవారం మాజీ ఎంపీటీసీ కావలి లక్ష్మి రవీందర్ యాదవ్, కురువ మల్లేష్, ఆధ్వర్యంలో గురు స్వాములు ఉమా శంకర్‌రెడ్డి, కే.పాండు యాదవ్ సమక్షంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.18 పడి మెట్లకు పూజలు చేశారు. అనంతరం, స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ కె.మైపాల్ యాదవ్, శబరీష భజన మండలి సురేష్ గౌడ్, విశ్వనాథ్, కుమార్, అయ్యప్ప స్వాములు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే జీవితం

- నేటి తరాలకు స్ఫూర్తిదాయకం
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్ తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అశ్విత డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి పూలే 194వ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సహంతో చదువుకుని తన తోటి మహిళలకు బాలికలకు చదువులు నేర్పించిన భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి బి.వంశీ, ఏ.తరంగ్ మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం విజయమ్మ, సుమలత, అరుణ, ఉమ, సంధ్య, రచయిత ఏ.భాస్కర్, కేవీపీఎస్ నాయకులు వేరేశం, ఉపాధ్యాయుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఈ నెల 4,5 జరిగే ఇస్తేమా కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శుక్రవారం ఇస్తేమా జరిగే ప్రాంతాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఇస్తేమాకు సంబంధించిన ఏర్పాట్లను ముస్లిం మత పెద్దలు, అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమానికి లక్షలాది మంది హాజరవుతున్న నేపథ్యంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే విధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆరు ఫైరింజలను అందుబాటులో ఉంచామని ఫైర్ ఇంజన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా పార్కింగ్ స్థలాలను ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇస్తేమా కార్యక్రమం విజయవంతం దిశగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. మంచి నీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ తెలిపారు. తగినన్ని మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనుల విషయంలో పెద్ద మొత్తంలో సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ పర్యవేక్షణలో రెండు రోజులపాటు సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, డీఎండబ్ల్యుఓ నవీన్‌రెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, ఈఈ ఆర్.డబ్ల్యూఎస్ రాజేశ్వర్, మిషన్ భగీరథ అధికారులు, తహసీల్దార్ సురేందర్, నార్సింగ్ ఏసీపీ రమణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరిరాజు, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





'ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్న లక్ష్యసాధన దిశగా సాగాలి'

నవతెలంగాణ చేవెళ్ల

ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్న లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయిపూలే 194వ జయంతిని పురస్కరించుకుని అనంత నారీ చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పాల్గొని మాట్లాడారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏమీ లేదని తల్లిదండ్రులు మెచ్చుకునేలా ప్రతి పిల్లవాడు బావి భారత పౌరులుగా ఎదగాలని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పిలుపునిచ్చాడు. చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుంటూ ఉన్నత లక్ష్యంతో విద్యను అర్జించాలని సమాజానికి,దేశానికి ఉపయోగపడే విధంగా కష్టపడాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెహర్నిస మాట్లాడుతూ ఉన్నత ఆదర్శాలను ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా కష్టపడుతూ ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధ్యాయురాలు, సామాజిక కార్యకర్త వాణి సక్కుబాయి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను ఆదర్శంగా తీసుకుని జీవించాలని బాల్యం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సామాజిక సమరసతకై పాటుపడిన సంఘసంస్కర్త, విద్యావేత్త సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళా లోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించుకున్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బాల్యం నుంచే కష్టపడి చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక .నాయకులు, అనంత నారి చేత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, సభ్యులు విజయ, లక్ష్మి భానుమతి, మేఘన, తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే

- తెలంగాణ బీసీ ఫ్రంట్ చైర్మెన్ గొరిగె మల్లేష్ యాదవ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

మహిళా లోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే జీవితమని తెలంగాణ బీసీ



ఫ్రంట్ చైర్మెన్ గొరిగె మలేష్ యాదవ్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని వాసవి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఆడపిల్లల చదువు వారి అభ్యున్నతి గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రిబాయి పూలే కృషి అని అన్నారు. మహిళల అభివృద్ధికి పాటుపడిన మొట్టమొదటి బహుజన మహిళ ఆమె భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలుగా మహారాష్ట్ర సాతార్ జిల్లాలోని నయాగ్రవ్ గ్రామంలో 1831 జనవరి 3న ఒక సామాన్య రైతు కుటుంబంలో సావిత్రిబాయి జన్మించిందన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన సావిత్రిబాయి 1848లో భర్తతో కలిసి బాలికల కోసం పూణేలో మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పి చదువులు చెప్పడం ప్రారంభించారన్నారు. మహిళా హక్కులే మానవ హక్కులను అనేక సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మాదారం రమేష్, జిల్లా బీసీ ఫ్రంట్ అధ్యక్షులు కసర ముని కృష్ణ యాదవ్, కళాశాల కరస్పాండెంట్ శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ కితావాత్ మంగోలాల్, ఉపాధ్యాయులు సుధాకర్, సురేష్, నిఖిల్, రవికుమార్, ప్రశాంత్ శోభారాణి, హారిక, వేద, భార్గవి, మమత, లావణ్య, కావ్య, టి బాలరాజ్ యాదవ్, పర్వతాలు పాల్గొన్నారు.



యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహానికి పూలమాలవేసి, మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె తన జీవితంలో ఎన్నో అడ్డంకులను, ఎదుర్కొని కష్టపడి బాలికల విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహనీయురాలని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వరూధిని, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్, ఎస్కే జహీర్ ఆజాద్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కే రవి, బి అరుణ, డి భాగ్యశ్రీ, హుస్సేన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, పుష్ప, నవ్య పాల్గొన్నారు.



ఆరోగ్య జీవన ప్రమాణాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-షాబాద్



పడాల చారిటబుల్ ట్రస్టు సహకారంతో వెల్ స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాబాద్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలతో పాటు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు ఆరోగ్య జీవన ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వ్యక్తిగతంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే అనుకున్నా లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరిన వారి జీవితాలను విద్యార్థులు తమ జీవితానికి అన్వయించుకోవాలని సూచించారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యామిని మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి కార్యక్రమం అని విద్యార్థులకు ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు రెండు పాఠశాలలతో కలిపి సుమారు 180 మంది హాజరయ్యారని తెలిపారు. సంస్థ నిర్వాహకురాలు సురేఖ, మేనేజర్ పవన్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, కెరీర్ గైడెన్స్ ట్రైనర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON" BLE II ADDL. JR. CIVIL JUDGE - CUM-XIII ADDL. METROPOLITA MAGISTRATE, AT: RAJENDERANAGAR.
O.S. No: 153 of 2024

Between:
Gula Kavi Raj . ...Plaintiffs
And
1.The Tahaildar Rajendra Nagar Mandal,
2.All Concern ...Defendants

WHEREAS the above-named Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2. You are i.e., D2 hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 17th day of January 2025 at 10:30 O' Clock in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined experty.

(BY ORDER OF THE HON'BLE COURT)
K. Ramesh Goud,
Advocate
H.No.5-7, Shanthinagar Colony, HydershakoteVillage
Gandipet Mandal,
Ranga Reddy District-500091.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT : AT: AMANGAL
O.S.NO.95 OF 2023

Between;
Megada jangaiah @ Megadi jangaiah ...PLAINTIFFS
AND
Megada Ramesh & 4 others ...DEFENDENTS

Sir/ Madam's,
Please take notice that the Plaintiff herein have filed the above suiSUIT FOR SUIT FOR DECLARATION & CONSEQUENTIAL RELIEF OF INJUNCTION., before this Hon'ble Court. The Hon'ble court ordered notice to **Defendant 1.** 1. Megada Ramesh S/o M. Jangaiah ,Aged about: 25 yrs., Occ: Private employee,R/o H.No. 1-2, Kadthal village and Mandal, R.R. District PC-509 358. **Defendant no 5:**Mokharala Srihari S/o. M. Veera Bhadraiah, Aged about: 26 years, occ.: Agri culture, R/o H.No. 2-267/3, Indra nagar colony, Jedcherla, Mahabubnagar District - 509 301 and the same is posted to 07-01-2024 at 10:30 AM for appearance. If anyone has any objection for such claim such person shall be present or represented by any advocate on the said date and time otherwise the matter will be decided on merits

//BY ORDER OF THE COURT//
M/s. K. Ganesh,
Advocate
Cell : 9030394039
9052394039
R/o 2-216, Kadthal Village & Mandal, Ranga Reddy District

IN THE COURT OF THE HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
OS NO. 131 OF 2021

BETWEEN:
AlluriKamalamma and another ...Plaintiffs
AND
K. Manikyamma and others ...Defendants

NOTICE

To,
D30- M/s Bhrigu Infra Pvt. Ltd., Rep. by Managing Director, Marpina Venkat Rao S/o Late Appala Swamy Naidu, Office at Flat No. G2, Plot No. 146 and 147, Jabilli Residency, Saibalaji Enclave, Mallampet,Quthubullapur Mandal, Rangareddy District. ...Defendant No. 30

Take notice that the Plaintiffs filed the above O. S. No. 131 of 2021 for partition and separate possession of the suit schedule properties against the defendants including you and the above case stands posted on 23-01-2025 at 10.30 AM for appearance either you in person or through counsel before the HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY COURT ORDER //
R. VENKATESHAM,
G. PENTAIAH,
R. RAJASHEKAR GOUD,
Advocates,
Office : 5-47, Bhanoor(V), Patancheru (M), Sangareddy District,
Cell: 9948906063

IN THE COURT OF THE HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
IA NO. 911 OF 2021
IN
OS NO. 131 OF 2021

BETWEEN:
AlluriKamalamma and another ...petitioners/ Plaintiffs
AND
K. Manikyamma and others ...Respondents/ Defendants

NOTICE

To,
R30- M/s Bhrigu Infra Pvt. Ltd., Rep. by Managing Director, Marpina Venkat Rao S/o Late Appala Swamy Naidu, Office at Flat No. G2, Plot No. 146 and 147, Jabilli Residency, Saibalaji Enclave, Mallampet,Quthubullapur Mandal, Rangareddy District.
...Respondent/ Defendant No. 30

Take notice that the petitioners/ Plaintiffs filed the aboveIA NO. 911 OF 2021 INO. S. No. 131 of 2021 for injunction in the suit if partition and separate possession of the suit schedule properties against the respondents including you and the above case stands posted on 23-01-2025 at 10.30 AM for appearance either you in person or through counsel before the HONOURABLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY, failing which on that day the matter will be heard Ex-Party and decided accordingly as per law.

// BY COURT ORDER //
R. VENKATESHAM,
G. PENTAIAH,
R. RAJASHEKAR GOUD,
Advocates,
Office : 5-47, Bhanoor (V), Patancheru Mandal, Sangareddy District
Cell: 9948906063

\IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT LB NAGAR
SOP No.3 OF 2024

BETWEEN:
BOMMAREDDY NAGESH REDDY .....Petitioner
AND
RAVINDER REDDY KALLEM AND OTHERS ....Respondent

To,
JYOTHSNA VANGIPURAM S/o. Not known, Aged: Not known, Occ: Executive Member, Hayangreeva Foundation and Education Society, R/o.2-225/19, New Venkateshwara Colony, Jillelguda, Saroornagar, Ranga Reddy, Telangana.
(Respondent No.6)

Please take Notice that the above Petition has filed a Suit vide SOP No.3 of 2024, on the file of the III Additional District and Sessions Judge, Ranga Reddy District at LB Nagar for: to direct independent audit of all accounts opened under the name of the Society by a third-party auditor to direct the respondent to provide the Petitioner with copies of the bank statements pertaining to tall the accounts as refereed to under prayed (i) as agreed to in the meeting held on 07-02-2024 to direct the respondents to provide the petitioner with the copies of the minutes of all meetings and resolutions passed in any such meetings, without his knowledge and presence as the Treasurer (in accordance with the byelaws) to direct the respondents to maintain status-quo in relation to the affairs of the Society until the resolution of the disputes between the petitioner and the respondents about the management of the society and injunct the respondents from passing any resolution(s) towards the removal of the petitioner as the Treasure the Society. Please take Notice that the Petitioner filed the above SOP No.3 of 2024 against the Respondent and the Hon'ble Court was pleased to post the matter on 10-01-2025 for your appearance. Therefore, you are herewith informed to appear before this Hon'ble Court on 10-01-2025 at 10.30 A.M. in person or along with your Counsel failing which the Hon'ble Court shall Proceed the matter in your absence.

"BY ORDER OF THE HON'BLE COURT"
A.NAGARAJU
ADVOCATE
Plot No.6 & 7, Sree, Ramana Villas, Green Hills Colony, Kothapet, Hyderabad
Cell No.9989492952

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT LB NAGAR
SOP No.4 OF 2024

BETWEEN:
BOMMAREDDY NAGESH REDDY .....Petitioner
AND
MEENAKSHI SRIRANGAM AND OTHERS ....Respondent

To,
JYOTHSNA VANGIPURAM S/o. Not known, Aged: Not known, Occ.:Executive Member, Hayangreeva Foundation and Education Society, R/o. 2-225/19, New Venkateshwara Colony, Jillelguda, Saroornagar, Ranga Reddy, Telangana.
(Respondent No.6)

Please take Notice that the above Petition has filed a Suit vide SOP No.4 of 2024, on the file of the III Additional District and Sessions Judge, Ranga Reddy District at LB Nagar for: to direct independent audit of all accounts opened under the name of the Society by a third-party auditor to direct the respondent to provide the Petitioner with copies of the bank statements pertaining to all the accounts as refereed to under prayed (i) as agreed to in the meeting held on 07-02-2024 to direct the respondents to provide the petitioner with the copies of the minutes of all meetings and resolutions passed in any such meetings, without his knowledge and presence as the Treasurer (in accordance with the byelaws) to direct the respondents to maintain status-quo in relation to the affairs of the Society until the resolution of the disputes between the petitioner and the respondents about the management of the society and injunct the respondents from passing any resolution(s) towards the removal of the petitioner as the Treasure the Society. Please take Notice that the Petitioner filed the above SOP No.4 of 2024 against the Respondent and the Hon'ble Court was pleased to post the matter on 10-01-2025 for your appearance. Therefore, you are herewith informed to appear before this Hon'ble Court on 10-01-2025 at 10.30 A.M. in person or along with your Counsel failing which the Hon'ble Court shall Proceed the matter in your absence.

"BY ORDER OF THE HON'BLE COURT"
A.NAGARAJU
ADVOCATE
Plot No.6 & 7, Sree, Ramana Villas, Green Hills Colony, Kothapet, Hyderabad
Cell No.9989492952

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి - వికారాబాద్
శనివారం | జనవరి 04 2025 | www.navatelangana.com

మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మధుసూదన్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

నూతన సంవత్సరంను పుస్కరించుకుని శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు నగరంలోని ఆయన నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మెన్ మల్లేష్, వైస్ చైర్మెన్ కావలి చంద్రశేఖర్, డైరెక్టర్లు ఓంప్రకాష్ రెడ్డి, రాముపాల్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



నవతెలంగాణ-మొయినాబాద్

నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు మైసని రవి కుమార్, కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు, అలీం భాయ్, మాజీ ఉప సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కుకుడాల జంగారెడ్డి సతీమణి కుకుడాల యాదమ్మ అనారోగ్యంతో మృతి

- నివాళులర్పించిన పార్టీ నాయకులు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

నవతెలంగాణ-మంచాల

తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వాతంత్ర్య సమరయోధులు అమరజీవి కామ్రేడ్ కుకుడాల జంగారెడ్డి సతీమణి కుకుడాల యాదమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె అంతిమయాత్రలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహరావు, నాయకులు పి.జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగల్ల భాస్కర్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు గోరింకల నర్సింహ, మండల కార్యదర్శి రావుల జంగయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గ రాములు, డబ్బికార్ మమత, సిలీవేరు రాజు, ఆర్.స్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డబ్బి కార్ అజయ్ బాస్, పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రాంరెడ్డి, చీదేడ్ మాజీ సర్పంచ్ తెలకపల్లి సత్య నారాయణ, కర్నాటి వెంకన్న, వెలిగ పల్లి మల్లేష్, ఓరుగంటి సత్తయ్య మాజీ సర్పంచులు కే.సత్యవతి, బాలకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ కుకుడాల జంగారెడ్డి, జపాల్ గ్రామ కమిటీ కార్యదర్శి కుకుడాల పాపిరెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుమలత, విజయ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సావిత్రిబాయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుమలత, విజయ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలకు చదువు కోసం ఎంతో కృషి చేసి మహిళలందరికీ చదువు నేర్పిన గొప్ప నాయకురాలు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాదులు వేశారన్నారు. మహిళ విద్య కోసం ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. చిన్నతనం నుండే ఎన్నో అవమానాలు పడుతూ తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి సమాజంలో జరుగుతున్న అసమానతలకు వ్యతిరేకంగా ఎన్నో రకాల ఉద్యమాలు నిర్వహించిన గొప్ప సంస్కర్తలు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావుపూలే అని తెలిపారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు అరుణ, సంధ్య, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా, పి. మున్ని తదితరులు పాల్గొన్నారు.



త్వరలోనే నోముల నుంచి ఆగపల్లి వెళ్లే రోడ్డుపై బీటీ రోడ్డు వేసేందుకు కృషి చేస్తాం

- నోముల మాజీ ఎంపీటీసీ పల్లాటి జయనందం
- కాంగ్రెస్ నాయకులు ఏర్పుల సంజీవ

నవతెలంగాణ-మంచాల

నోముల నుంచి ఆగపల్లికి వెళ్లే రోడ్డుపై త్వరలోనే బీటీ రోడ్డు వేసేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు నోముల మాజీ ఎంపీటీసీ పల్లాటి జయనందం, నాయకులు ఏర్పుల సంజీవ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నోముల నుంచి ఆగపల్లికి వెళ్లే రోడ్డు కంకర రోడ్డు కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలువురు ప్రయాణికులు రోడ్డు బాగలేకపోవడంతో ప్రమాదాలకు గురై మృతిచెందిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఇదే రోడ్డు సమస్యపై బీటీ రోడ్డు వేయాలని ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో గతంలో నోముల నుంచి ఆగపల్లి వరకు పాదయాత్ర చేసినట్టు గుర్తు చేశారు. కానీ అప్పుడు ఉన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్పందించకపోవడం వల్ల రోడ్డు సమస్య పరిష్కారం కాలేదన్నారు. కానీ ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి సహకారంతో ప్రొసిడింగ్ వచ్చిందని, త్వరలోనే బీటీ రోడ్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిబీపారు. కార్యక్రమంలో బద్దుల బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.







వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

- విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నవతెలంగాణ-పరిగి



వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం పరిగి మండలంలోని బీసీ బాలుర వసతిగృహం, ప్రభుత్వ గిరిజన వసతి గృహం, ప్రీ పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహం, తుంకల గడ్డలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, వంట సామాగ్రిని పరిశీలించారు. అనంతరం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్ టు ఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించి తాగు నీరును ఇవ్వాలని అన్నారు. వసతి



గృహాలు మరమ్మతు పనులు చేయించేందుకు కావాల్సిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా వసతి గృహాలకు నాణ్యమైన కలర్‌తో కూడిన పెయింటింగ్ వేయించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు తహసీల్దార్ ఆనందరావు, వసతి గృహాల సంక్షేమ అధికారులు బసప్ప, రవీందర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.





ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవతెలంగాణ-షాబాద్

ఆధునిక పద్దతుల్లో రైతులు వ్యవసాయం చేయడానికి ప్రభుత్వం అనేక రకాల పథకాలతో ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని అస్పల్లిగూడ గ్రామంలో శ్రీరాంరెడ్డి, రిత్విక‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఉద్యానశాఖ (హార్టికల్చర్) సహకారంతో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. పంటలసాగు యాజమాన్య పద్ధతులు, ఉపాధిహామీలో పండ్ల తోటల పెంపకం తదితర రాయితీ వివరాల గురించి హార్టికల్చర్ అధికారి సురేష్ రెడ్డి రైతులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్‌కు మార్కెట్‌లో ఎప్పుడు డిమాండ్ ఉంటుందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫామ్‌సాగుకు ఈ ఏడాది 3000 ఎకరాల్లో సాగు చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నామని, శుక్రవారం జిల్లాలోని 18 మండలాల్లో 330 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో 10వేల ఎకరాల ఆయిల్ ఫామ్ పంటను సాగుచేస్తే ఈ ప్రాంతంలోనే ఆయిల్ ఫామ్ పంటను కొనేలా కంపెనీని ఏర్పాటు చేయిస్తామన్నారు. ఇతర పంటలతో పోలిస్తే వ్యవసాయ కూలీల అవసరం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులందరు మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, సర్దార్‌నగర్ ఏఎంసీ చైర్మెన్ సురేందర్ రెడ్డి. జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు, ఏడీహెచ్ కిషన్‌రావు, ఏడీఏ సురేష్ బాబు, ఎంపీడీఓ అపర్ణ, ఏవో వెంకటేషం, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, డీటీ మధు, ఉద్యానవన శాఖ అధికారి కీర్తి కృష్ణ, ముడిమల పీఏసీఎస్ చైర్మెన్ ప్రతాపరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాఘవరెడ్డి, చేవెళ్ల స్వామి, వెంకట్ రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, రాహుల్ గుప్తా, రవీందర్ నాయక్, గౌరీశ్వర్, రామవేందర్, మర్పల్లి కృష్ణారెడ్డి, బుచ్చయ్య, చెన్నయ్య, నర్సింహులు, మహేందర్ గౌడ్, సుభాష్ రెడ్డి, మాదవరెడ్డి, శ్రీరాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రబాకర్ రెడ్డి, యాదగిరి, నర్సింహులు, వ్యాల్యూ ఆయిల్ సీఈవో రామకృష్ణ, జిల్లా కోఆర్డినేటర్ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

పత్రికలు ప్రజల సమస్యలు వెలికితీసేందుకు కృషి చేయాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మహేశ్వరం



పత్రికలు ప్రజల సమస్యలు వెలికితీసేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె నివాసంలో నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పత్రికలు ఉపయోగపడాలని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై వార్తలు రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని తెలిపారు. భవిష్యత్‌లోనూ అదే విధంగా కథనాలు రాయాలని తెలిపారు. అలాగే మహేశ్వ రం మండల కేంద్రంలోని సీఐ వెంకటేశ్వర్లు కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా సీఐ మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షులు హనుమగల చంద్రయ్య, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు గాదే థామస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంగోతు రాజునాయక్, మహేశ్వరం నవతెలంగాణ రిపోర్టర్ కొండని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కొండకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో అజరామం పద్య నాటిక ప్రదర్శన





నవతెలంగాణ-శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రసిద్ధ కవి విశ్రాంత తెలుగు భాష ఉపాధ్యాయులు ప్రముఖ వాగ్గేయ కారకులు దొరవేటి రచించిన అజరామం పద్య నాటిక శుక్రవారం ప్రదర్శించినట్టు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక పద్య నాటిక మన తెలంగాణ ప్రాంతంలోని పటాన్ చెరువు ప్రాంతంలో జన్మించిన పొన్నగంటి తెలగన కవి జీవిత నేపథ్యంగా రచించినదని అన్నారు. ఈ పద్య నాటికలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాత్రధారులుగా నటించారని తెలిపారు. ప్రముఖ కీబోర్డ్ ప్లేయర్ శంకర్, తబలా వాయిద్యాకారులు బతుకమ్మ రాజశేఖర్, బాల్‌రెడ్డి సంగీత సాహిత్యంలో వాయిద్యా సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ పద్య నాటికల్లో నటులుగా నటించిన ఉపాధ్యాయులు కమలేష్, హనుమంతు,రఫుద్దీన్, ఆశీర్వాదం, శ్రీనయ్య, సురేష్, మజురుల్లా అన్సారి, శ్రీనివాస్ జైతుపల్లి, రెడ్యా రాథోడ్, సుధాకర్ గౌడ్, నవీన్ గొర్రెతోక, శ్రీనివాస్ ఎన్నారం, శివరాం, చిరంజీవులు, హరిచరణ్, రిషికేశవులు, వివిధ పాత్రలు ధరించి ఆహుతులను అలరించారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

నవతెలంగాణ-శంకర్‌పల్లి



భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి అయిన సావిత్రిబాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షదాయకమని అంబేద్కర్ మండల యువజన సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు బండారి బాలకిషన్ అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ చదువు ద్వారానే సమాజంలో సమూలమైన మార్పు వస్తుందని తెలిపారు. స్త్రీ జాతికి ఉచితంగా విద్యను అందించి భారతదేశంలోనే అప్పటి మడి ఆచారాలు ఆ కాలంలోనే ఉన్నప్పటికీ వాటిని త్యజించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తి ఘటించారని అన్నారు. తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో స్త్రీలకు విద్యనందించుటకై అగ్రకుల అహంకారులు ఎన్నో అవమానాలు చేసిన, పెండతో నీళ్లు చల్లిన మొక్కవోనీ ధైర్యంతో స్త్రీల విద్య కై అహర్నిశలు శ్రమించిన మీ స్ఫూర్తి, ఖ్యాతి, బావి తరాలకు ఆదర్శవంతంగా ఉంటుందని విద్యనందించిన మహెూన్నతమైన వ్యక్తి పూలే జ్యోతి బాయ్ అని కొనియాడారు. ఆ మహనీయురాలికి తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఆమె జన్మదినం అయిన జనవరి 3ను మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవంగా ప్రకటించడం హర్షదాయకమని అన్నారు. మహనీయులను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాలక పక్షానికి అభినందలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.



సావిత్రిబాయి జీవితం మహిళలకు ఆదర్శం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సావిత్రిబాయి జీవితం మహిళలకు ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ అన్నారు. శుక్రవారం పాషా, నరహరి స్మారక కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం పోరాడాలన్నారు. మహిళలకు చదువు వద్దు అనే కాలంలో మహిళలకు పాఠశాలలు పెట్టి చదువు చెప్పిన చదువుల తల్లిని కొనియాడారు. బాల్య వివాహాలు, సతి సహగమనం వంటి సంఘ సంస్కరణ ఉద్యమాలు చేశారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయన్నారు. సమాజంలో మహిళలపై అనేక హత్యలు, లైంగికదాడులు జరుగుతున్న శిక్షలు విధించే దాంట్లో జాప్యం జరుగుతుందన్నారు. మహిళా సాధికారిక కోసం స్వయం ఉపాధి కోసం మహిళలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారిని ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు, మహిళ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయమ్మ, సుమలత, అరుణ, మున్ని, ఇందిరా, సంధ్య ఉమ, అనురాధ, సంతోష మస్తాన్ బి, లక్ష్మీ, మండల నాయకులు ప్రభుదాసు, నర్సింహ, విగ్నేష్, భాస్కర్, యాదగిరి, తరంగ్, రజక్ పాషా, మహేష్, రాఘవేందర్, వంశీ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాల్, మేడిపల్లిల్లో సొసైటీలను ఏర్పాటు చేయాలి

- పీఏసీఎస్ చైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాచారం

రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని మాల్, మేడిపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నాంపల్లి హెచ్‌డీసీసీబీలో డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకురుమ సత్తయ్య, డీసీఓ సుధాకర్, డీసీసీబీ సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం వారి అధ్యక్షతన నూతన సొసైటీల ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. యాచారం పీఏసీఎస్ పాలకమండలి మాల్, మేడిపల్లిలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని తీర్మానాన్ని అందించారు. ఈ సందర్భంగా చైర్మెన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా అందించే సేవలను రైతులకు అందుబాటులోకి తేవాలని కోరినట్టు చెప్పారు. ఈ రెండిటిపైన హెచ్‌డీసీసీబీ దృష్టి సారించాలని తెలిపారు. తప్పకుండా ఈ రెండు గ్రామాల్లో నూతన పీఏసీఎస్‌లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తే బాగుంటుందని పాలకమండలి అభిప్రాయపడ్డట్టు ఆయన పేర్కొన్నారు. వీటి ఏర్పాటు పైన యాచారం పీఏసీఎస్ తీర్మానాన్ని అందించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కారింగ్ యాదయ్య, సీఈవో నాగరాజు, డైరెక్టర్లు పాశ్చ భాష, కొండా మధుకర్ రెడ్డి, కరంతోటు నరేందర్, గొరిగే ఐలయ్య మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, కొండాపురం కలమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యువకులకు 5 కే రన్, యువతులకు 2 కే రన్ పోటీలు

- బండలేమూర్ మాజీ పాతు లోతు మంగ శ్రీనివాస్

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని బండలేమూర్‌లో ఆదివారం నిర్వహించే యువకులకు 5 కే రన్, యువతులకు 2 కే రన్ పోటీలలో యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బండ లేమూర్ మాజీ సర్పంచ్ పాతులోతు మంగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువకులు డ్రగ్స్, గంజాయికి ఎక్కువగా బానిసలు అవుతున్నారని ,వాటికి వ్యతిరేకంగా యాంటి డ్రగ్స్ అవేర్నెస్ కోసం 5 కే రన్, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఆడపిల్లలపై లైంగికదాడులు, వివక్షత,చిన్న చూపు దానికి వ్యతిరేకంగా సేవ్ ది గర్ల్ అవేర్నెస్ కోసం 2 కే రన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 5.30 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. జే.రాకేష్ (ఎన్.ఐ.ఎస్.అథ్లెటిక్ కోచ్) ఉంటారని మొదటి బహుమతి రూ.3 వేలు, రెండవ బహుమతి రూ.2వేలు మూడవ బహుమతి 1000 రూపాయలు అందజేస్తామని తెలిపారు. కావున రంగారెడ్డి జిల్లా యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఏసీపీ కే.వి.పీ రాజ్, మంచాల, ఇబ్రహీంపట్నం సీఐ మదు, మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్, వల్లపు ప్రదీప్ యాదవ్,వట్టి కృష్ణ యాదవ్, హను మంతుల విక్రమ్ గౌడ్,బీమన మోని శేఖర్ యాదవ్ , పల్లె శివ హాజరు కానున్నారని తెలిపారు.



ఘనంగా సావిత్రిబాయి పూలే 194 జయంతి

నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాలులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.మంగరాజు, అధ్యాపకులు డాక్టర్ సుంకర రమేష్, సైదులు, రామారావు, రామిరెడ్డి, శ్రీనివాస్, జ్యోతి, రాధా, ప్రమీల, యాదయ్య, పెద్దయ్య, రాఘవులు, సుధా పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో





మండల పరిధిలోని నేదునూరు ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, పుష్పలత, అంగన్‌వాడీ టీచర్స్ యశోద, సుమతి, పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

కందుకూరు మండలం నేదునూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. మహిళా టీచర్లకు శాలువాతో సన్మానించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్లా, ఎండీ. బషీర్, విజయ మోహన్‌రెడ్డి, కృష్ణ, సురేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

'మహిళల తేజోమూర్తి సావిత్రిబాయి పూలే'

నవతెలంగాణ-షాబాద్



మహిళల తేజోమూర్తి భారత తొలి ఉపాధ్యా యురాలు, తొలి సామాజిక విప్లవ కారిణి, కులవ్యవస్థకు చరమ గీతం పాడిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని షాబాద్ మండలంలో బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె విగ్రహానికి, ఆమనగల్ గురుకుల, మాంటిసోరి స్కూల్, ఎల్గొండగూడ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీసేన జాతీయ అధ్యకుడు బర్క కృష్ణ, అమనగల్ గురుకుల ప్రిన్సిపాల్ వినోల, మాంటీసోరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దేవిడరెడ్డి, మీనాక్షి, గౌతమి, సవిత, రమా, శ్రీదేవి, సుశీల, శ్రీధర్, వరలక్ష్మి, నిర్మల, స్వరూపారాణి, కేదార్నాథ్, గోపాల్, వెంకటరమణ, సుగుణ, మల్లేష్‌గౌడ్, నాయకులు రాపోల్ నర్సింహులు తదితరులు ఉన్నారు.

స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి బీమ్ భరత్

నవతెలంగాణ-చేవెళ్ల



స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డిని శుక్రవారం వారి వారి నివాసాలలో చేవెళ్ల ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, కాంగ్రెస్ చేవెళ్ల సీనియర్ నాయకులు జోకర్ అన్న గారి శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, యోజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, మొయినాబాద్ కాంగ్రెస్ నాయకులు మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పాండ్ గౌడ్‌కు పితృవియోగం

నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-మాడ్గుల



తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడుగుల ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్ తండ్రి కొత్త చిన్న జంగయ్య గురువారం రాత్రి మృతిచెందారు. ఈ సందర్భంగా నాయకులు శుక్రవారం నర్సాయిపల్లి గ్రామంలో జంగయ్యగౌడ్ భౌతిక కాయానికి పూలమాల ఘటించి నివాళులర్పించారు. పాండుగౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో తెలంగాణ పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు బట్టు కిషన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు దళపతిగౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు గౌని నరసింహగౌడ్, నాయకులు కాట్ల యాదయ్య గౌడ్, పులికంటి లక్ష్మయ్య, ఇర్విన్ యాదయ్యగౌడ్, పర్వతాలు, కొప్పుల జగన్‌గౌడ్, ఉడతల నందీశ్వర్‌గౌడ్, కొప్పుల శేఖర్‌గౌడ్, అరవింద్‌గౌడ్, జింకల భాస్కర్, గౌని సురేష్ గౌడ్, పాలకూర్ల వెంకటేష్ గౌడ్, మండల పాత్రికేయులు శిరసావాడ చంద్రశేఖర్, రచలపల్లి నర్సింహ్మా, చాట్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

'చదువులతల్లి సావిత్రి బాయి పూలే'

నవతెలంగాణ-పరిగి



చదువులతల్లి సావిత్రిబాయి పూలే అని మాతృభూమి అభివృద్ధి సేవా సంస్థ చైర్మెన్ పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతృభూమి అభివృద్ధిసేవా సంస్థ చైర్మెన్ పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న మహిళలకు, బహుజనులకు చదువు లేకుండా చేశారన్నారు. బడుగుబలహీన వర్గాలకు కులామతాలకు అతీతంగా సమాన విద్య ఉండాలని ఆనాడే విద్యని అందించిన క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే దంపతుల ఆశయ సాధన నిజమవుతుందన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం చాలా సంతోష కరమైన విషయమన్నారు. కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చేర్క సత్తయ్య, ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, జిల్లా జేఏసీ చైర్మెన్ ముకుంద నాగేశ్వర్, రాజన్న, సాలెటి వెంకట్, శంకర్, రవీందర్ నాయక్, పెద్ది రాజు, ఇలియాష్, బాబ్యానాయక్, రమేష్ ముదిరాజ్, చామంతి బాయి, బాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు

'మహిళల అభివృద్ధికి దారి చూపిన మార్గదర్శి సావిత్రిబాయి పూలే'

నవతెలంగాణ-కుల్కచర్ల



మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, వీరనారి, సామాజిక సంస్కర్త ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లీ సావిత్రి బాయిపూలే అని ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల కోశాధికారి విట్టల్, మండల నాయకులు ప్రవీణ్, శ్రీశైలం, వినయ్, ధారసింగ్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

మల్లెపల్లిలో ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

నవతెలంగాణ-దోమ



మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను స్మరిస్తూ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు మంగమ్మ, స్వాతి, భీమమ్మ వెంకట్ లక్ష్మిలకు పాఠశాల బృందం, అంబేద్కర్ యువజన నాయకులు సన్మానించారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం యువకులు సభ్యులు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, రవీందర్, శ్రీను, ఉపాధ్యాయుల బృందం మల్లేపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, నర్సింలు, కృష్ణ, అంజి, గ్రామపెద్దలు అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

నవతెలంగాణ-మంచాల

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డీ అజ్మథ్‌ఖాన్, తుల్జీరాం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎంతో కాలంగా సావిత్రిబాయి పులే జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రతి సంవత్సరం అనేక చోట్ల కార్యక్రమాలు నిర్వహించిందని, ప్రస్తుత ప్రభుత్వం సావిత్రి బాయి పులే విద్యా రంగానికి చేసిన కృషిని, మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సమాజంలో మహిళా విద్యా కోసం ఎనలేని కృషి చేసిందని, మొక్కవోని ధైర్యంతో మహిళా అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి బాయి పులే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా సావిత్రిబాయి పులే జయంతిని నిర్వహించారు.





సావిత్రిబాయి పూలే అందించిన సేవలు మరువలేనివి



- ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు

నవతెలంగాణ-యాచారం

మహనీయురాలు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అందించిన సేవలు సమాజం ఎన్నడూ మరువబోమని పలువురు ప్రముఖులు కొనియాడారు. మహిళామణులు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని సూచించారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని మాల్, మేడిపల్లి, తమ్మలోనిగూడ, నంది వనపర్తి, యాచారం తదితర గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా బహుజన



మహిళలందరికీ చదువు నేర్పి సామాజికంగా వారిని ఆమె చైతన్యం చేసినట్టు తెలిపారు. సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సావిత్రిబాయి పూలే అందించిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతినీ
మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం

- బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్
- మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల సావిత్రిబాయి జయంతి వేడుకలు



నవతెలంగాణ-తాండూరు

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే జయంతి నీ, మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలో జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు నరేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే అట్టడుగున్న ఉన్న వారి చదువు కోసం ముఖ్యంగా మహిళల చదువు కోసం విశేషంగా కృషి చేశారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ..విద్య అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్‌కు చెందిన బాలకృష్ణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు కుర్చీలు, ప్యాడ్లు ఉచితంగా అందజేశారు. మహిళా ఉపాధ్యాయులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని పలు సాంస్కృత కార్యక్రమాలు తోపాటు సావిత్రిబాయి చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తిదాయకం

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మద్దూరి ఫౌండేషన్ చైర్మెన్ మద్దూరి అశోక్ గౌడ్



నవతెలంగాణ-షాద్‌నగర్ రూరల్

మహిళల అభ్యున్నతికి, కులవివక్ష, బాల్యవివాహాల నిర్మూలనకు పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దూరి ఫౌండేషన్ చైర్మెన్ మద్దూరి అశోక్‌గౌడ్ అన్నారు. జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి చదువుతోనే సాధ్యమనే విషయాన్ని గుర్తించి, మహిళల్లో అక్షర జ్ఞానాన్ని నింపిన విజ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించి సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆమె రచనలు దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కలిగించాయనీ గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే ధైర్య సాహసాలు ఉద్యమ పోరాట పటిమ మహిళా లోకానికి స్ఫూర్తి దాయకమనీ చాటుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించాలని రాజకీయాల ప్రత్యేకంగా ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-కొడంగల్

భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువులతల్లి సంఘ సంస్కర్త, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని యువజన కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్‌పల్లి శ్రీనివాస్, కన్నోజు వెంకటేశ్వర్లు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు నిరంతరం చదువు అందించిన త్యాగమూర్తి అని కొనియాడారు. మహనీయులు ఇచ్చిన చైతన్యం, స్ఫూర్తి, జ్ఞానం రాబోయే తరాలకు అందించేందుకు సమాజం ఉన్నంతవరకు వారి జయంతి, వర్థంతి వేడుకలను నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ జీవో నెంబర్ 9ను విడుదల చేయడాని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హనుమంతు, జగన్, సాయిలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'పోరాట యోధురాలు సావిత్రి బాయి పూలే'



నవతెలంగాణ-కొడంగల్

మహిళల సమస్యలకు పరిష్కార మార్గం చూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని నవీన ఆదర్శ పాఠశాల వ్యవస్థాపకులు డివి.వెంకటయ్య, నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ తెలిపారు. శుక్రవారం నవీన ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటిసారిగా భారతదేశంలో మహిళలకు విద్యావకాశాలు కల్పించాలని పోరాడిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి అని కొనియాడారు. చిన్నతనంలోనే పెండ్లి కావడం తో విద్యకు దూరమైనప్పటికీ, ఆ తర్వాత భర్త మహాత్మ జ్యోతిబాపూలే సాయంతో చదువుకుని, బాలికల కోసం పూణేలో ప్రత్యేకంగా మొట్టమొదటి బాలికల పాఠశాల స్థాపించిన మహిళా నేత సావిత్రి బాయిపూలే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, సన, అతిక్, సంతోష్ పాల్గొన్నారు.



నేడు షాద్‌నగర్‌లో మంత్రి సీతక్క పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు

నవతెలంగాణ-షాద్‌నగర్‌రూరల్

షాద్‌నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సీతక్క పర్యటించనున్నట్టు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ అలీఖాన్, కాంగ్రెస్ గిరిజన నేత రఘు, సీనియర్ నేత కష్టారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్ మండలాల్లో వివిధ అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతోపాటు నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. నియోజకవర్గ అభివద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి రోజుకు19 గంటలు శ్రమిస్తున్నారని తెలిపారు. పదేండ్లలో అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్ పాలకులకు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం హడావిడిగా అభివృద్ధి పనులు చేపట్టారని, నిధులు విడుదల కాకుండానే ఓట్ల కోసం అభివృద్ధిపై రాజకీయం చేశారని మండిపడ్డారు. పాత జాతీయ రహదారి విస్తరణ పనులను అసంపూర్తిగా వదిలేశారని, కొన్ని పనులు పూర్తి చేసినా కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇవ్వలేదని దుయ్యబట్టారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్‌లో ఏ ఒక్క అభివృద్ధి పనిని చేపట్టలేదన్నారు. నియోజకవర్గ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నిత్యం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చిస్తున్నారనీ, బీఆర్ఎస్ నేతలు అనవసరంగా ఆరో పణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకల చెన్నయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీఖాన్, సీనియర్ నేతలు బస్వం, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు పారిశుధ్య కార్మికుల వినతి



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ వసంతకు శుక్రవారం పారిశుధ్య కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం, ఆదివారం రెండు రోజులు నిరసన దీక్షలు చేపడుతున్నట్టు తెలిపారు. సీఐటీయూ ఆమనగల్ ఏరియా కన్వీనర్ జె.పెంటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒగ్గు రవి, విజయ్, గోపాల్, పెంటయ్య, హంసమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-బొంరాస్‌పేట్

బొంరాస్‌పేట్ మండలం, కొత్తూరు గ్రామంలో కుల నిర్మూలన పోరాట సమితి (కేఎన్‌పీఎస్) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ప్రత్యామ్నాయ సంస్కృతిలో భాగంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రన్న అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కేఎన్‌పీఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్‌పల్లి శ్రీనివాసులు హాజరై, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య తెలంగాణ ఉద్యమకారుడు రేగడి మైలారం శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హనుమంతు, బీసీ సంఘం నాయకులు బాలరాజ్, రత్నం, మహిళలు అనసూయ, సూర్య కళ, బచ్చమ్మ, జ్యోతి, నవనీత, రాములమ్మ, వార్డు మెంబర్ చందు, పసుల లాలప్ప, రాజు, శ్రీనివాసు, అశోక్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

- 40 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 22 లీటర్ల సారా స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీఐ బద్యానాద్ చౌహాన్



నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ ఎక్సైజ్ పరిధిలోని ఆయా మండలాల్లో శుక్రవారం విస్తృత దాడులు నిర్వహించినట్లు ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండలంలోని పల్లె చెల్క తాండాలో 2, కొర్షకుంట తాండాలో 2, వాసుదేవ్ పూర్ 1 కేసు నమోదు చేసి 40 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 22 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా పల్లె చెలక తండా పరిధిలోని అటవీ ప్రాంతంలో 550 లీటర్ల నానబెట్టిన బెల్లం ఊట పానకం ధ్వంసం చేసి , 3 కేసులు నమోదు చేసినట్టు ఆయన చెప్పుకొచ్చారు. పై కేసులకు సంబంధించి అయిదుగురిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గుడుంబా, గంజాయి, మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చుటలో భాగంగా ఆమనగల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది విస్తృత దాడులు నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. 24 గంటలు తమ సిబ్బంది గట్టి నిఘాతో విధులు నిర్వహిస్తున్నారని, ఎలాంటి వారైనా గంజాయి, గుడుంబా, మత్తు పదార్థాలతో పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, స్వప్న, సిబ్బంది శంకర్, నర్సింహ, సురేష్ బాబు, బాబు, దశరథ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టోర్నమెంట్

- ఈనెల 8 నుంచి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు

నవతెలంగాణ-తాండూరు

తాండూరులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో టోర్న మెంట్ నిర్వహిస్తున్నారు. ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు తాండూరు పట్టణంలోని గౌతమీ మోడల్ స్కూల్ మైదానంలో నిర్వహించనున్నారు. తాండూరు నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖోతో పాటు ప్రత్యేకంగా బాలికలకు త్రో బాల్ పోటీలు నిర్వహించేందుకు తగు ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ జెడ్పీ హెచ్ఎస్ స్కూల్, ప్రయివేట్ స్కూల్ విద్యార్థులు టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. మరింత సమా చారం కోసం సెల్: 9701586893,9951197417లకు సంప్రదిం చాలన్నారు.

తెలంగాణ బీసీ మహాసభ జిల్లా సంయుక్త కార్యదర్శిగా బుడ్డ నరసింహ



నవతెలంగాణ-షాద్ నగర్ రూరల్

తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా బుడ్డా నరసింహ ముదిరాజును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుపాటి శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. శుక్రవారం పట్టణంలోని దేవి గ్రాండ్ మీటింగ్ హాల్లో రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులు క్యూసెట్ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మెట్టు కాడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ లు హాజరయ్యారు. జిల్లా కమిటీనీ మరింత బలోపేతం చేయాలని, జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కమిటీలు నియమించి, బీసీలను ఏకం చేయాలని నేతలకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర సభ్యులు, ఎలికట్ట మాజీ వార్డు సభ్యులు బుడ్డ నరసింహ ముదిరాజ్‌నీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి మాధవాచారి, మల్లేష్ , శంకర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సావిత్రి భాయి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టుల నివాళి



నవతెలంగాణ-షాద్‌నగర్

సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆమె విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో గొప్ప మార్పునకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించినట్టు తెలిపారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు తమ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. బీసీల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసమే రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వేను పూర్తి చేశామన్నారు. మహిళలను విద్యా వంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళా టీచర్లు సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ అలీఖాన్, కాంగ్రెస్ నేతలు రఘు నాయక్, చెంది తిరుపతిరెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, బాలరాజుగౌడ్, అగ్గనుర్ బస్వము, ఇబ్రహీం, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే మోహన్, జాంగారి రవి, ఖదీర్, తుపాకుల శేఖర్, బాధే పల్లి సిద్దార్థ, దిలీప్ కుమార్, బుడ్డ నర్సింలు, జర్నలిస్టులు సత్యనారాయణ, ఖాజా పాషా, లక్కకుల రమేష్, నరేష్, ఫనీంద్ర, రమేష్ నర్సింహారెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, కస్తూరి రంగనాథ్, రాఘవేందర్ గౌడ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి





- ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయం
- సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ప్రధానోపాధ్యాయురాలు అక్కమహాదేవి

నవతెలంగాణ-పెద్దేముల్

సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అక్కమహాదేవి అన్నారు. శు క్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళల జీవితాలలో అక్షర ధారీగా నిలిచిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి ని అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. సావిత్రిబాయి పూలే రచించిన జీవిత విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని సూచించారు. అనంతరం తోటి మహిళా ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఫైమిదా బేగం, శకుంతల, యశోద, విజయలక్ష్మి, శిరీష, బుజ్జమ్మ, అలవేలమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





నవతెలంగాణ -కొందుర్గు

కొందుర్గు మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఎమ్మార్సీఎస్ భవనంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) గాయిత్రి దేవి, మహిళా ఉపాధ్యాయులు, షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొని మహిళలకు చదువుతోపాటు, అనేక రకాల హక్కులు కల్పించేందుకు అనేక పోరాటు చేసినట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, కాంగ్రెస్ కొందుర్గు మండల నాయకులు కృష్ణారెడ్డి, నాయకులు అక్రం అలీ, ప్రయివేటు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని దళితవాడాలోని ఎంపీపీ (పీ) పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు, యువనాయకులు పాల్గొన్నారు.

కొందుర్గు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా పలువురు యువకులు కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు చదువుకుని అన్ని రంగాలలో రాణించాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ,సెల్ మండల అధ్యక్షులు బోరిగే నరేందర్, సీనియర్ నాయకులు రామస్వామి, యువ తరం యూత్ సభ్యులు రాజు, జిల్లెల్ల అశోక్, బోయ నర్సింలు, స్టార్ బుచ్చయ్య, శీలం వేణు, అశోక్, దేవా దాయ శాఖ చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, డి. శ్రీను,జీబీ కృష్ణ, అడ్వకేట్ నరసింహ, తొండపల్లి దర్శన్, బొజ్జిగారి అశోక్, బుర్రరాజు, తీగలపల్లి గోపాల్, పాల్గొన్నారు.



చిత్రపురి కాలనీ అక్రమాలపైన సీబీఐ దర్యాప్తు జరపాలి

● ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్



నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీ చిత్రపురి కాలనీ సొసైటీ అక్రమాలపై సీబీఐతో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీలోని చిత్రపురి కాలనీలో పార్టీ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డ సొసైటీ కమిటీ సభ్యత్వాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ సొసైటీ ఆస్తులను జప్తి చేయాలన్నారు. ప్లాట్ల కోసం విడతల వారిగా డబ్బులు చెల్లించిన తర్వాత కూడా వారికి కేటాయించకపోవడం దారుణం అన్నారు. అక్రమంగా ప్లాట్లను అమ్ముకోవడం దుర్మార్గమన్నారు. చిత్రపురి అవినీతి కమిటీ సపోర్ట్ చేస్తున్న కో-ఆపరేటివ్ అధికారులపైన సస్పెండ్ వెయిట్ వేయాలని కోరారు. అన్యాయానికి గురి అయిన వందలాది మంది సినీ కార్మికులకు తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 6న తమ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశానికి సినీ ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, హాఫ్, యువ జన విభాగం అధ్యక్షులు విజయ్, మహిళా విభాగం అధ్యక్షులు యమునాగౌడ్, లక్ష్మి నాయుడు, అధికార ప్రతినిధి జావిద్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల సన్నిధిలో ముంగి జైపాల్‌రెడ్డి ఫ్యామిలీ



నవతెలంగాణ-గండిపేట్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం మరింత ఎక్కువగా పనిచేస్తాదని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అందరూ బాగుండాలని కోరుకున్నట్టు తెలిపారు.

సీఎం కప్ రెజ్లింగ్ పోటీలో జిల్లా యువకుల విజయం



నవతెలంగాణ-గండిపేట్

సీఎం కప్ రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా యువకులు విజయం సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలను హనుమకొండలో నిర్వహించారు. ఈ పోటీల్లో రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏడుగురు విజయం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కోచ్ శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో నార్సింగి గ్రామానికి చెందిన యువతకులు గెలుపొందినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో కూడా రాణించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సన్నీ, హేమంత్, రాజు, మోహన్, అరవింద్, ప్రణవ్, వినయ్, సందీప్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి'



నవతెలంగాణ-గండిపేట్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, బీఆర్ఎస్ బండ్లగూడ కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఇందిరా పార్క్ వద్ద బీసీల మహాసభకు బండ్లగూడ కార్పొరేషన్ నుంచి దాదాపు 800 మంది బీసీలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు డిక్లరేషన్ ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని బీసీల మహాసభను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చట్టసభలలో బీసీలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాముడియాదవ్, ప్రకాష్, నాగరాజ్, రాజు, మురళి, పెంటయ్య యాదవ్, సందీప్, కృష్ణ, ప్రవీణ్, దుర్గే, శాంతి నాయక్, లక్ష్మమ్మ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దుదాం



● కమిషనర్ బి.శరత్‌చంద్ర

నవతెలంగాణ-గండిపేట్

కాలుష్య రహిత కార్పొరేషన్‌గా బండ్లగూడను తీర్చిదిద్దుదామని కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శుక్ర వారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ హిమాయత్‌సాగర్ పురపాలక సంఘం కార్యాలయంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు ఏర్పాటు చేసిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బండ్లగూడ కార్పొరేషన్ వార్డుల్లో, బస్తీలలో రోడ్లపైన ఎక్కడపడితే అక్కడ చెత్తను కాల్చకుండా ఇంటికి వచ్చిన చెత్త బండిలోనే చెత్తను వేయాలని కోరారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయడం, కాల్చడం వంటి చర్యలు చేయరాదన్నారు. చెత్తను తరలించకుండా కాల్చడం వంటి చర్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, ఆర్ఐ శివకుమార్, ఏఈ రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-గండిపేట్

చీకటి నుంచి వెలుగులోకి అడుగులు వేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే సేవలు ఆదర్శమని కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నార్సింగ్ మున్సిపాలిటీ 8వ వార్డులో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మహిళ ఉపాధ్యాయులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మంజుల, మోహిని, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-గండిపేట

సావిత్రిబాయి పూలే జయంతి, ఉమెన్స్ టీచర్స్ డేను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకా డమీలో అకాడమీ డైరెక్టర్ ఆధ్వర్యంలో సావిత్రిబా యి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే జయంతి, ఉమెన్స్ టీచర్స్ డే సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాలను ఎంజీఐటీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి సన్మానించారు.



బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి వార్డు బైరాగిగూడ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయురాలను మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్ సన్మానించారు.



నార్సింగి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌ న్సిలర్లు, గండిపేట మండల విద్యాధికారి విజయ్‌కుమా ర్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సావిత్రి బాయి జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి, నార్సింగ్ చైర్‌పర్సన్, కమిష నర్, మండల విద్యాధికారి, తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-గండిపేట్

కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌ డ్‌ను ముదిరాజు కార్పొరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కలిసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ భవన్‌లో కలిసి ఆయను సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో నియోజవర్గ నాయకులు నరేందర్, సాయికుమార్, షరీఫ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, బాలురెడ్డి, ఆర్కె మల్లేష్‌యాదవ్, మాజీ వైస్ చైర్మెన్ శ్రీరాములు, మాజీ డైరెక్టర్, నాయకులు పాల్గొన్నారు.



భవనంపై నుంచి పడి ఆర్మీ కెప్టెన్ మృతి



నవతెలంగాణ-గండిపేట్

ప్రమాదవశాత్తు భవనం పై నుంచి జారి పడి భారత సాయుధ దళాలలో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. నార్సింగ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్ టౌన్‌లో నివాసం ఉంటున్న శంకర్‌రాజ్‌కుమార్ భారత ఆర్మీ దళాలలో కెప్టెన్ హొదాలో లక్నోలో విధులు నిర్వహిస్తున్నారు. 2025 నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి లక్నో నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. తన ఇంటి వద్ద బాల్కనీలో నిలబడి ఉన్నాడు. ప్రమాదవశాత్తు అక్కడి నుంచి జారిపడ్డాడు. దాంతో ఏదో శబ్దం రావడంతో అతని భార్య బయటకు వచ్చి చూడగా శంకర్ రాజ్‌కుమార్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పడి ఉన్నాడు. వెంటనే భార్య గట్టిగా అరవడంతో పొరుగు వారు ఘటనా స్థలానికి వచ్చారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సత్తా చాటాలి పతకాలు సాధించాలి



● కొండ విజయ్ కుమార్

నవతెలంగాణ-చందానగర్

గచ్చిబౌలి స్టేడియంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న రాష్ట్ర మాస్టర్స్ అథ్లెట్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా అత్యధికంగా మెడల్స్ సాధించాలని రంగారెడ్డి జిల్లా మాస్టర్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ తెలిపారు. పోటీల్లో పాల్గొననున్న రంగారెడ్డి జిల్లా మాస్టార్లకు శుక్రవారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ట్రాక్ సూట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్స్ అథ్లెట్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మన రంగారెడ్డి మాస్టర్స్ సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ నూనె సురేందర్, ట్రెజరర్ స్వాతి, శివలీల. స్వప్న, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి



● కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఐక్యత ద్వారానే యాదవుల అభివృద్ధి జరుగుతుందని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన "అల్ ఇండియా యాదవ మహాసభ" స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాగం నాగేందర్ యాదవ్ హాజరై మాట్లాడారు. యాదవులంతా ఐకమత్యంగా ఉండాలని.. రాజకీయంగా.. ఆర్థికపరంగా ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ప్రెసిడెంట్ బద్దుల బాబురావు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్‌యాదవ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్‌యాదవ్, బొంతు శ్రీదేవి యాదవ్, ఐలేష్‌యాదవ్, రాష్ట్ర యువజన కార్యదర్శి పోచబోయిన వినోద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి సెక్షన్‌లో కొత్త సర్వీసుల విడుదల అండ్ షిఫ్టింగ్ పనుల కోసం కొద్దిసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ కొమరం భీమ్ ఫీడర్ 33/11 కేవీ టీఎన్‌జీఓ సబ్‌స్టేషన్ నుంచి శనివారం ఉదయం 10:00 నుంచి 10:30 వరకు టిఎన్‌జీఓ కాలనీ, కుమారమంగళం భీమ్ ప్రాంతాల్లో, 11కేవీ జయభేరి ఫీడర్ 33/11కేవీ ఐఐటి సబ్ స్టేషన్ నుండి ఉదయం 10 నుండి 11 వరకు జయభేరి ఎన్‌క్లేవ్, ఏపీహెచ్ బి కాలనీ 4వ దశ, పాత గచ్చిబౌలి వీధి నెం.3 ప్రాంతాల్లోను, 11కేవీ గౌలిదొడ్డి మరియు మంజీర డైమండ్ హిల్స్ (జర్నలిస్ట్ కాలనీ) ఫీడర్లు రెండూ 33/11 కేవీ నానక్ రామ్‌గూడ సబ్‌స్టేషన్ నుండి 11 నుండి 11:30 వరకు గౌలిదొడ్డి గ్రామం, అపర్ణ షాంగ్రిల్లా, ఫేజ్, కేశవ నగర్, ఫేజ్, కేశవ నగర్ అగ్నిమాపక కేంద్రం, 60 చదరపు గజాల భూముల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

33/11 కేవీ ఐఐటీ సబ్‌స్టేషన్ నుండి 11కేవీ జీపి అర్ఎ ఫీడర్ 11:30 నుండి 12:00 వరకు జీపిఅర్ఎ క్వార్టర్స్, యూసిఓ బ్యాంక్ లేన్, గ్రీన్ ల్యాండ్ కాలనీ ప్రాంతాల్లో, 11కేవీ సాయి ఐశ్వర్య ఫీడర్ 33/11 కేవీ ల్యాంకో సబ్‌స్టేషన్ నుండి 12:30 నుండి ఒంటి గంట వరకు ఖాజాగూడ భాగం, సాయి ఐశ్వర్య కాలనీ ప్రాంతాల్లో, 33/11 కేవీ ఐఐటి సబ్‌స్టేషన్ నుండి 11కేవీ జేవి కాలనీ ఫీడర్ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 01:30 వరకు జేవి కాలనీ ప్రాంతాల్లో, 11కేవీ వాసవీ ఫీడర్ 33/11కేవీ జనచైతన్య సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 2:30 వరకు వాసవీ జీపీ గోల్ఫ్ వ్యూ అపార్ట్‌మెంట్లు, సంధ్యా ఎలైట్, హెచ్ఎండీఏ భవనాలు, ఎస్ఎఎస్ ఇన్‌ఫ్రా ప్రాంతాల్లో, 33/11కేవీ ఐఐటి సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ పాత గచ్చిబౌలి ఫీడర్ ఇంద్రా నగర్, పాత గచ్చిబౌలి వీధి నెం.1 అండ్ 2, సెంట్రల్ మాల్ మధ్యాహ్నం 2:30గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు. 11కేవీ చర్చి ఐటీ అండ్ గోల్ఫ్ వ్యూ ఫీడర్‌లు రెండూ 33/11కేవీ నానక్‌రామ్‌గూడ సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 3:30 నుంచి సాయంత్రం 4గంటల వరకు నానక్‌రామ్‌గూడ గ్రామం, హనుమాన్ దేవాలయం, ఎస్సి బస్తీ, టీజీఐఐసి, వైఎస్అర్ భవన్ మొదలైన ప్రాంతాల్లో, 11 ఎస్కి ఫీడర్ 33/11కేవీ ఎస్కి సబ్ స్టేషన్ నుంచి సాయంత్రం 4గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు ప్రభావితమైన ప్రాంతాలు జయభేరి ఎన్‌క్లేవ్, ఎస్కి స్టాఫ్ కాలేజ్ మొదలైన ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

వేమన కాలనీ ప్రాంతాల్లో...

క్యాపిటల్, డీసీ పనుల కారణంగా శనివారం ఉదయం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. ఉదయం 10:30గంటల నుంచి 11గంటల వరకు 33/11కేవీ వేమన కాలనీ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ పాత బాంబే ఎక్స్-రోడ్ ఫీడర్ పరిధిలోని ఓల్డ్ బాంబే రోడ్, వేముకుంట, వెనుక వైపు రామరాజ్ కాటన్ షాప్, బీహెచ్ఈఎల్ మెయిన్ రోడ్, గౌతమి నగర్ ప్రాంతాల్లో, 12:00 నుండి 12:30 వరకు 11 కేవీ శ్రీరామ్ నగర్ ఫీడర్ 33/11కేవీ చందానగర్ సబ్ స్టేషన్ నుండి శ్రీరామ్ నగర్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, కినారా హొటల్, గంగారం ప్రాంతాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు 33/11కేవీ వేమన కాలనీ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ ఫ్రెండ్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని శిల్పా ఎన్‌క్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ మరియు అర్జున్ రెడ్డి కాలనీ ప్రాంతాల్లోనూ, మధ్యాహ్నం 1:30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 11 కేవీ శంకర్ నగర్ ఫీడర్ 33/11కేవీ చందానగర్ సబ్ స్టేషన్ నుండి వెలువడుతుందని, గౌతమి నగర్, గౌతమి నగర్ వార్డ్ ఆఫీస్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, శిల్పా ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు.

శిల్పారామంలో కర్ణాటక గాత్ర కచేరి



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమంలో శుక్రవారం ఎస్‌విజి కళావర్షిణి మ్యూజిక్ అండ్ డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువులు సంధ్య రాణి కోసూరు శిష్య బృందం కర్నాటక గాత్ర కచేరి, మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. లిఖిత, హవీష్, కౌటిల్య వేణువుపై కమల్, బాలకృష్ణ, వరవీనా, కాలభైరవాష్టకం , శాన్వి, నిర్విజ్ఞా కీబోర్డ్‌పై లింగాష్టకం, శ్రీ రామ శ్రీ రామ, తేజస్వి వయోలిన్‌పై అచ్యుతం వందేమాతరం మొదలైన పాటలు పలికించారు. గాత్ర కచేరిలో సరళీస్వరాలు, అంబుజా వాసిని, జంట స్వరాలూ, గణేశా, స్వరపల్లవి, స్వరజతి, గోవిందాశ్రిత, అన్నమయ్య కీర్తనలు, మొదలైనవి హంసిని, జాహ్నవి, ఆర్నవి, హనుశ్రీ, యువన్, మాన్విత మొదలైన వారు ఆలపించారు. భరతనాట్య ప్రదర్శనలో గణపతి పాలయ మాం, గణేషకౌతం, వీణ పుస్తక దారిని, రామ రామ, శ్రీ విఘ్నరాజం భజే, దశావతారం అంశాలను నిర్విజ్ఞా, ఖుషి, మనస్విని, హంసిక, సమన్విత, మిధున, శ్రీనిక, రుత్విక, తరుణీ, ఆర్వీ, జోషిత, కార్తీక మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఐఏఎస్ లక్ష్మిలు హాజరై కళాకారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి, ఎస్ఆర్ శంకరన్ వార్షికోత్సవం

నవతెలంగాణ-రంగారెడ్డిప్రాంతీయప్రతినిధి

సమాజంలో సమానాత్వాన్ని చాటడమే సావిత్రిబాయి పూలేకి అర్పించే నివాళి అవుతుంని వక్తలు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి, ఎస్.ఆర్. శంకరన్ ఐఏఎస్ అకాడమీ 9వ వార్షికోత్సవ సభ శుక్రవారం కె.సురేందర్‌రెడ్డి అధ్యక్షతన ఎస్.ఆర్.శంకరన్ ఐఏఎస్ అకాడమీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాన వక్తగా రిటైర్డ్ ప్రొఫెసర్ దేవరాజు మహారాజ్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడమే మహాత్మ సావిత్రిబాయి పూలేకి అర్పించేటువంటి నివాళి అవుతుందని పేర్కొన్నారు. అనంతరం Ex.IOFS,Addition al Commissioner, Commercial Taxex.Rtd వై సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఈ సమాజంలో చాలా ఉన్నతమైనటు వంటి విలువలని అందించారాని ఆ విలువల కోసం విద్యార్థులు పాటుపడాలని, అలాంటి మహనీయుల జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. భారతదేశ సమాజం లో మొట్టమొదటి ఆదర్శ వివాహం చేసింది, జ్యోతి బాపూలే సావిత్రిబాయి పూలే దంపతులేనని కొనియాడారు. ఎస్.ఆర్.శంకరన్ ఐఏఎస్ అకాడమీ తొమ్మిది సంవత్సరాల కాలంలో సాధించిన ప్రగతిని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సతీష్‌కుమార్ వివరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవరాజు మహారాజు సతీమణి కృష్ణకుమారి, వై.సత్యనారాయణ సతీమణి డాక్టర్ లక్ష్మీదేవి, రిటైర్డ్ ఇంజనీర్ సిద్దార్థ, ఫ్యాకల్టీ జగన్నాథ్ మన్నె, విద్యార్థులు రవళి ప్రియ, నందిని, సంధ్య, నలిని, కే.చిన్నారి, గోపి, వెంకటేష్ అల్లు, మల్లేష్ గొల్ల, ఫణి కుమార్, కే.రామ్‌గోపాల్, గురు స్వామి, అకాడమీ సోషల్ మీడియా బాధ్యులు కోట మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది బి.సంధ్యారాణి, సుమన్ దలోడ్ బి.రంజిత్‌కుమార్‌పాల్గొన్నారు.



సబితారెడ్డిని, కార్తీక్‌రెడ్డిని కలిసిన గండిపేట్ మండల బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-గండిపేట్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గండిపేట మండలం నార్సింగ్ మున్సిపాలిటీ వట్టి నాగులపల్లి, మణికొండ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని విస్తరించాలని వారు కోరారు. పార్టీ బలోపేతం కోసం అన్నిస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తా మని కార్తీక్‌రెడ్డి కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, సాయి, బెంజిమెన్, చిరంజీవి, పొన్నయ్య, విక్రమ్, విజయ్, మణికొండ అధ్యక్షులు సీతారాం, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, ధనరాజ, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని కొంషట్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంగలి పాండు గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బాధితకుటుంబానికి సానుభూతి తెలిపి రూ.5 వేల ఆర్థికసాయాన్ని మండల మాజీ రైతు బంద్ అధ్య క్షులు నాయబ్ గౌడ్ ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ క్షుడు వీరేషం గౌడ్, నాయకులు రూప్ చందర్, బీమయ్య, ఖలీల్ పాల్గొన్నారు

అంతక్రియలకు ఆర్థిక సాయం

పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని గుండాల గ్రామంలో కుమ్మరి రామయ్య అకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయాన్ని తన అనుచరుల ద్వారా బాధితకుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు దోమ దస్తప్ప, జిల్లా తెలంగాణ కెరటం జర్నలిస్ట్ బోయిని చెన్నయ్య బోయినీ బాలరాజ్, తలారి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూతు కమిటీల ఎన్నిక





నవతెలంగాణ-కందుకూరు

మండలం నేదునూరులో బీజేపీ నూతన యూత్ కమిటీలను ఆ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు నల్లబోలు నరసింహారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాచుపల్లి గ్రామ బూత్ నెంబర్ 457వ బూత్ అధ్యక్షులుగా బాలగౌని వినోద్ గౌడ్, 458వ బూత్ అధ్యక్షుడిగా దేవోజి సాయిబాబా చారి, ఏకగ్రీవంగా నియమించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బాలగౌని రమేష్‌గౌడ్, ఇటమోని రాములు యాదవ్, కొంతం మసుదన్‌రెడ్డి, యాదగిరిగౌడ్, మహేందర్‌గౌడ్, ఎగిరిశెట్టి అనంత్, చాకలి జంగయ్య, పగడాల తరుణ్, జగదీష్ యాదవ్, కిరణ్, శ్రీశైలం యాదవ్ ఎగిరిశెట్టి సాయి, వంశీ ధర్మ, ప్రశాంత్ రెడ్డి, వంశీధర్ రెడ్డి,నవీన్ యాదవ్, శివ , పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

పీఆర్టీయూ టీఎస్ మండలశాఖ క్యాలండర్ ఆవిష్కరణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి 2025 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారని జిల్లా ప్రధాన కార్యదర్శి డి.అమర్నాథ్, మండల అధ్యక్షులు ఆర్.కేశవులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. సావిత్రి బాయి పూలె జన్మదిన సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు మాట్లాడుతూ.. పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, 50 శాతం పీఆర్సీని అమలు పర్చాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు తెలిపారు. రాష్ట్ర బాధ్యులు గోపాల్, లాల్య నాయక్, కృష్ణయ్య, మం డల విద్యాధికారి ఇ. వెంకట్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ సింగ్, ఎల్లారెడ్డి, భీమ్యా నాయక్, వేణుగోపాల్ సతీష్, యాదగిరి, వెంకటయ్య, భీమయ్య, నాయు మోద్దీన్, బాలు, పాండు, వెంకట్ చారి, వెంకట్‌రాములు, శ్రీనివాస్, చక్రవర్తి, సత్యనారాయణ, చైతన్య, రాజేష్, రాజుకుమార్, వెంకట్ దాస్, శివ తదితరులున్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రామ్మోహన్ రెడ్డి





నవతెలంగాణ-పరిగి

మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి మండలం నస్కల్,నర్సయ్య గుడా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నస్కల్ గ్రామాధ్యక్షుడు శ్రీధర్, నరేష్ గజమాలతో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సత్కరించారు. నర్సాయగూడలో రూ.20 లక్షలతో కలవర్టు నిర్మాణం, నస్కల్ గ్రామంలో రూ.20 లక్షలతో సీసీరోడ్డు, రూ.20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగ్, రూ.99 లక్షలతో నష్కల్ బర్కత్ పల్లి రోడ్డుపై కల్వర్టు నిర్మాణం, కేజీబీవీ అదనపు తరగతుల నిర్మాణం, రూ.81 లక్ష తో సైన్స్ లాబ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలో ప్రజలకు అన్ని వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజాపాలనలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, కలవట్లు, విద్యాభివృద్ధికి కావాల్సిన సదుపాయాలకు మరిన్ని నిధులు తెస్తానని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతు భరోసా, తదితర ఇచ్చిన హామీలు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక నాయకులు స్థానిక ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని సూచించారు. నస్కల్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటారని తెలిపారు. నస్కల్ గ్రామం పరిగి మున్సిపల్‌లో కలవడం వల్ల మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, వైఫ్ చైర్మన్ అయ్యూబ్, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, దండు అశోక్, చిన్న నరసింహులు, రాజ పుల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శశికళ ఆనందం, కాంగ్రెస్ పార్టీ పరిగి మండల మహిళా అధ్యక్షులు ప్రేమలత వెంకటేష్, నస్కల్ గ్రామ అధ్యక్షుడు శ్రీధర్, మాజీ ఎంపిటిసి వెంకటేష్ , రత్నము,ప్రేమ్ కుమార్ అక్బర్,రామక్రిష్ణ,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





పీఏసీఎస్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఫ్లెక్సీల రగడ





- అధికార పార్టీల నేతల మధ్య రంజుకున్న రాద్ధాంతం
- ఓ వర్గానికి చెందిన ఫ్లెక్సీలను చించేసిన మరో వర్గం కాంగ్రెస్ నేతలు
- ఫ్లెక్సీలలో తమ నాయకుల ఫోటోలు లేవంటూ ఆందోళన
- భారీగా మొహరించిన పోలీసులు

నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మెన్ యాదవ రెడ్డి ప్రమాణ స్వీకారంలో ఒకే వర్గానికి చెందిన నాయకుల ఫోటోలు ఫ్లెక్సీలో వేశారంటు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో వర్గం వారు బ్యానర్ చించడంతో పోలీసులు సముదాయించి పంపివేశారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమావేశానికి వచ్చి భోజనానికిబ వెళ్లారు. అంతటితో ఆగకుండా అధికార పార్టీకి చెందిన ఓ వర్గం వ్యక్తులు ఎమ్మెల్యేతో మాట్లాడుతామని వచ్చారు. అంతలోనే ఓ వ్యక్తి సభ ప్రాంగణంలోనే మళ్లీ బ్యానర్ చించి వేసాడు. పోలీసులు వెంటనే అప్రమత్తమై వారిని పోలీస్ వాహనంలో పోలీస్ స్టేషన్ తరలించారు. వారిని సమావేశం అనంతరం వారిని విడుదల చేశారు.

"ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని గెలిపించినందుకు అరెస్టులా.."

కాంగ్రెస్‌కి ఓటు వేసి ఎమ్మెల్యేగా రామ్మోహన్ రెడ్డిని గెలిపించినందుకు పోలీస్ స్టేషన్‌లో బంధిస్తారని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ వర్గం వారు గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, సంపల్లీ హరిబాబు, షబ్బీర్, జావీద్, నవీన్ రెడ్డి, డప్పు రవి, నరేష్, ఇక్కి శివ కుమార్, మల్లేష్ యాదవ్, శ్రీశైలం, హైమద్, రాజేందర్ రెడ్డి, జగన్ రెడ్డిలు దోమ ప్రధాన చౌరస్తాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గ్రూప్ రాజకీయాలను పెంచి పోషించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్తామన్నారు. సొంత పార్టీ వాళ్ళనును పోలీస్ స్టేషన్‌లో పెట్టించడం ఎంతవరకు సమాంజసమన్నారు. 'నిన్న మొన్న వచ్చిన నాయకులు, కార్యకర్తలవీ ఫోటోలు ఉంటాయి కానీ, మేము పార్టీ కోసం కష్టపడం మా సీనియర్ నాయకుల ఫోటోలు పెట్టారా అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మరోసారి సపోర్ట్ చేయబోం' అని వారు బహిరంగంగా హెచ్చరించారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

వికారాబాద్‌లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాములుపై అయ్యప్ప స్వాముల ముసుగులో ఉన్న దుండగులు దాడికి పాల్పడ్డారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారంవికారాబాద్‌లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దాడి చేసిన అయ్యప్ప మూకలపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని తక్షణమే ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. వికారాబాద్ పట్టణంలోని యన్‌టీఆర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి ఎ.రాములు, కోశాధికారి మాయిస్ ఖాన్, జిల్లా కార్యదర్శులు బాబురావు, పవన్‌కుమార్, బసప్ప, శంకర్, ముత్యప్ప, వికారాబాద్ నవాబ్ పెట్, థరూర్, జి రాములు, తిరుపతయ్య, రవీందర్, పరమేశ్, అజయ్ కుమార్, అశోక్, అబ్దుల్ కవి, ప్రభాకర్, పరమేష్, వినోద్, రవీందర్, విజయ్ కుమార్, శివయ్య వై నర్సింలు, బంటార అధ్యక్షులు వెంకట్ సీనియర్ నాయకులు టి రామచంద్రయ్య, రాజరత్నం, మోమిన్ పేట్ బాధ్యులు సర్దార్, కరుణాకర్, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక నవతెలంగాణ

- ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్
- కడ్తాల్‌లో నూతన సంవత్సర నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆమనగల్

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను నిరంతరం వెలుగులోకి తెస్తూ నవతెలంగాణ దిన పత్రిక ప్రజా గొంతుకగా మారిందని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రములోని తన నివాసంలో ఆయన పలువురు స్థానిక నాయకులతో కలిసి 2025 నూతన సంవత్సర నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలను వెలికి తీయాల్సిన బాధ్యత పత్రికలపై ఉందన్నారు. పది మందికి ఉపయోగపడే కథనాలను ప్రచురించే పత్రికలను ప్రజలు ఎల్లప్పుడు ఆదరిస్తారన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయక్, నాయకులు నరసింహ పాల్గొన్నారు.



అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



ఎమ్మార్సీ భవనంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసి ఎమ్మెసీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి **నవతెలంగాణ-కొందుర్గు**



ఆడ పిల్లలు ఆత్మాభిమానంతో బతుకాలంటే చదువు ఒక్కటే మార్గం

- 150 ఏండ్ల క్రితమే విద్య ప్రాధాన్యతను చాటిచెప్పిన ఘనత సావిత్రి జ్యోతిరావు పూలే
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత
- జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఘనంగాలి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-పెద్దేముల్

ఆడపిల్లలు ఆత్మాభిమానంతో బతుకాలంటే చదువు ఒకటే మార్గమని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అనాగరిక సమాజంలో బాలికలకు విద్యా ప్రాధాన్యతను చాటి చెప్పిన ఘనత జ్యోతిరావు పూలే దక్కిందని కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పది మంది మందుబాబులకు జైలు ఏడుగురికి జరిమానా

- తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

మద్యం తాగి వాహనాలు నడిపిస్తూ పట్టుబడిన మందుబాబులకు జైలు, జరిమాన విధిస్తూ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉమా హారతి తీర్పు ఇచ్చినట్టు తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పది మందికి జైలుతో పాటు జరిమానా, మరో ఏడుగురికి జరిమానా విధించినట్టు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ న్యూసెన్స్ చేసిన వ్యాపారికి, లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించినట్టు వెల్లడించారు. గత నెలలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో బాల కిష్టయ్య(తాండూరు)కు మూడు రోజులు జైలు, వడ్డే మహేష్ (కోటబాస్‌పల్లి) యాదగిరి (హన్మాపూర్)లకు రెండు రోజులు జైలు శిక్షతో పాటు జరిమాన ఒక్కొక్కరికి రూ. వెయ్యి జరిమాన విధించారని తెలిపారు.

అదేవిధంగా రత్నం(రేగుండి), పాండు గౌడ్(కల్లూరు), రియాజ ్(తాండూరు), రాజు(కర్చికలన్), సంజీవరెడ్డి(తాండూరు), రామకృష్ణారెడ్డి ి(తాండూరు), నారాయణ(బెన్నూర్)లతో పాటు మరో ఏడుగురికి ఒక రోజు జైలతో పాటు రూ.వెయ్యి జరిమానా విధించారని తెలిపారు. దీంతో పాటు తాండూరు పట్టణంలో తోపుడు బండి ద్వారా ట్రాఫిక్ అంతరాయానికి కారణమైన మాక్సూద్(తాండూరు పట్టణం)కు రూ. 500ల జరిమాన, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ. 2500 జరిమానా విధించినట్టు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ అంతరాయం కలిగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- ప్రముఖ న్యాయవాది యాదిలాల్‌తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆమనగల్



చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని ఆదిశగా న్యాయ వాదులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఆమనగల్ బార్ అసోసియేషన్ సభ్యులు అండేకార్ యాదిలాల్ రూపొందించిన 2025 నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను న్యాయవాది యాదిలాల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చట్టాలు, న్యాయవ్యవస్థపై అవగాహన కల్పించడంతో పాటు పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయవాదులు ముందుకు రావాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు పవన్ కుమార్ రెడ్డి, ఐజాక్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

- రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
- యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు
- మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి



నవతెలంగాణ-కొడంగల్

భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక సంఘ సంస్కర్త సావిత్రి బాయి పులే జయంతిని జనవరి 3వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ జీవో నెంబర్ 9 ను విడుదల చేయడాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు అన్నారు. కొడంగల్ లోని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల ఆకాంక్షలను గౌరవించి సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా గొప్ప నిర్ణయమన్నారు. అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కని సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళలను అక్షరాస్యులను చేయడానికి ఎంతో శ్రమించారని ఆమె త్యాగాన్ని, కృషిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. గత ప్రభుత్వాలకు ఇలాంటి మంచి ఆలోచనలు రాలేదని కేవలం తమ స్వార్థం కోసం మాత్రమే పని చేశాయని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, బడుగు, బలహీన వర్గాల కోసం పని చేస్తుందని చెప్పడానికి ఇదే గొప్ప ఉదాహరణ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

ప్రజా అవసరాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రోడ్ల పనులు చేపట్టాలి

- అధికారుల సమీక్ష సమావేశంలో
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నవతెలంగాణ-కొడంగల్

ప్రజా అవసరాలకు ఎలాంటి సమస్యల తలెత్తకుండా రోడ్ల పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో పంచాయత్ రాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో కోడంగల్ లోని కాడ ప్రత్యేక అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం పరిధిలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్‌బీ రోడ్ల నిర్మాణాలకు 2 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. రోడ్లు వేసే క్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను ముందస్తుగానే తొలగించుకుని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రోడ్డు పనులు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖల అధికారులతో సంప్రదించుకొని సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నిర్లక్ష్యం వహించకుండ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మంజూరు అయిన పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ అన్నారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు గదులు, ప్రహరీ గోడలు, అంగన్‌వాడీ భవనాల పనులను వేగవంతంగా చేయాలని ఆయన తెలిపారు. ఇప్పటికే నిధులు మంజూరై పనులు చేపట్టని వాటికీ సోమవారం నుంచి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ సంజీవ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ నీలవతి, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, ఇడబ్ల్యూఐడీసీ ఈఈ రాంకుమార్, ఇంజినీరింగ్ విభాగం డీఈ, ఈఈలు పాల్గొన్నారు.



త్వరలో కడ్తాల్‌లో పీఏసీఎస్ ఏర్పాటు

- డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రములో త్వరలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈమేరకు శుక్రవారం జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య, డీసీఓ సుధాకర్, సీఈఓ సుబ్రహ్మణ్యం శాస్త్రీ తదితరులకు వినతి పత్రం అందజేసినట్లు వెంకటేష్ గుప్తా తెలిపారు. అనంతరం జరిగిన చర్చలో వీలైనంత త్వరగా కడ్తాల్ లో పీఏసీఎస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల పీఏసీఎస్ చైర్మెన్ లు చంద్రశేఖర్, వైస్ చైర్మెన్ రవి, డైరెక్టర్లు వెంకట్ రామిరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, సీఈఓ దేవేందర్, సిబ్బంది పద్మాకర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి జయంతి



● పాల్గొన్న నార్సింగి గురుకుల ప్రిన్సిపాల్ సుజాత

నవతెలంగాణ-గండిపేట్

సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. శుక్రవారం నార్సింగి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం అన్నారు. సావిత్రి బాయిః పూలేను మహిళలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, పీడీ, పీఈటీ, ఉపాధ్యాయురాలు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు



నవతెలంగాణ-మియాపూర్

సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి సీపీఐ కార్యదర్శి టి.రామకృష్ణ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటస్వామి, డీహెచ్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.చందుయాదవ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు. కే.సుధాకర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కూన కాసిం, బీఓసీ కే.శివకుమార్, ఏఐవైఎఫ్ కార్యదర్శి ధర్మ తేజ, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి టీ.నితీష్, ప్రెసిడెంట్ ఎస్.కొండలయ్య, ఆటోరంగం బాలస్వామి, గోపి, ప్రజానాట్యమండలి కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలో భాగస్వాములవుదాం: కవిత



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాజకీయాలకు అతీతంగా ఉద్యమంలో భాగస్వాములు అవుదాం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి నాయకురాలు అర్చన సేనాపతి జాగృతి సభ్యులు శుక్రవారం కవితను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మునుకుంట్ల నవీన్ గౌడ్ తెచ్చిన నూతన క్యాలెండర్ ను కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. కవితను కలిసిన వారిలో కిరణ్ కుమార్, భగత్ యాదవ్, సునీల్ జోషి, రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, ఈశ్వర్, అజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'చదువుల తల్లి సావిత్రిబాయి పూలే'



నవతెలంగాణ-గండిపేట్

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సేవలు అందరికీ ఆదర్శమని కౌన్సిలర్ కే.రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ శ్రీరాములు, మాజీ డైరెక్టర్ నీనేష్, ప్రసాద్ దుబే, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్‌రెడ్డి, ఏర్పుల కుమార్, లక్ష్మి శ్రీ, నాయకులు శ్రావణ్ కుమార్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సావితిబాయి పూలే జయతి వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి.రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మొట్టమొదటి మహిళ అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మియాపూర్ ఆల్విన్ కాలనీలోని అడ్వకేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్రయాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బీసీ కన్వీనర్ ఒంగూరు శ్రీనివాస్‌యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్నముదిరాజ్ హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజేషన్ సెక్రటరీ సత్యనారాయణయాదవ్, గోపాల్‌యాదవ్, చారి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తి దాయకం



● బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మహిళల విద్యకు సావిత్రి బాయి పూలే చేసిన సేవలు స్ఫూర్తి దాయకమని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్‌యాదవ్ అన్నారు. దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పోరాటాలను, ఆమె సేవలను కొనియాడా రు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమెకు రవీందర్‌యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు హరీష్‌రావు, బాబు మెహన్, మల్లేష్, యాదగిరి, దేవరాజ్, రాజుపాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేను సన్మానించిన పోతుగంటి అశోక్

నవతెలంగాణ-ఆమనగల్

ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సన్మానించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పినట్టు అశోక్ పేర్కొన్నారు.



నోట్ బుక్స్, బ్లాంకెట్స్ అందజేత



నవతెలంగాణ-మొయినాబాద్

నూతన సంవత్సరం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి జిల్లా రెవెన్యూ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రేసా ఆధ్వర్యంలో వసతి గృహాల్లోని పేద విద్యార్థులకు 200ల నోట్ పుస్తకాలు, 200ల బ్లాంకెట్స్‌ను ట్రేసా ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా పేద విద్యార్థులకు సహాయానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన జిల్లా రెవెన్యూ ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ట్రేసా ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సహాయ కార్యక్రమాలు పేదలకు అందించనున్నామని తెలిపారు.



బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ -కొందురు

కొందుర్గు మండలంలోని పలు గ్రామాలలో బూతు కమిటీల ఎన్నిక జరిగిందని బీజేపీ నాయకులు చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందుర్గు మండలంలోని 16 గ్రామాలలో బూత్ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీలో చేరేందుకు యువకులు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతాపూర్ బోయ అశోక్, బాల్వంత్‌రెడ్డి, పర్వతాపూర్ మాజీ సర్పంచ్, కిసాన్ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్న నవతెలంగాణ'

నవతెలంగాణ -దిల్‌సుఖ్‌నగర్

నమ్మిన సిద్ధాంతం కోసం నవతెలంగాణ దినపత్రిక నిరంతరం కృషి చేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నవతెలంగాణ నూతన క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే తన నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలపై నిత్యం స్పందించే నవతెలంగాణ.. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వారధిగా పని చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాజకీయాలకు అతీతంగా నవతెలంగాణ దినపత్రికను పాఠకులు ఆదరిస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర చాలా కీలకం, పత్రికల్లో వచ్చే వార్తలను పాఠకులు అధికశాతం నిజమని నమ్ముతారని, వారిని వమ్ము చేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా ఎంత వేగంతో ముందుకు వచ్చిన ప్రతిక పాఠకులు పత్రికల్లో వచ్చిన వాస్తవాలను నమ్ముతున్నారని పేర్కొన్నారు. ఆన్ లైన్ డిజిటల్ యుగంగా మారుతున్న నేటి కాలంలో కూడా ప్రింట్ మీడియాకు తిరుగులేదని స్పష్టం చేశారు.